Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక : 125 | పేజీలు 8 | వెల : 5 | శుక్రవారం 24 అక్టోబర్ 2025

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9 కేబుల్ TV చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

ఉత్తేజిత దినపత్రిక | UV9

Contact : 94401 40418, 63038 17489



ముంబైలో అగ్ని ప్రమాదం

2వ.

## హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబుకు

# సంబంధమే లేదు

### ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి




అమరావతి:హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది ఏపీ సీఎం చంద్రబాబు కాదని, అది ఆయన భ్రమేనని ఏపీ మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు. 20 ఏళ్లపాటు హైదరాబాద్‌తో చంద్రబాబుకు సంబంధమే లేదని విమర్శించారు. హైటెక్ సిటీకి నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ శంకుస్థాపన చేయగా హైటెక్ సిటీ అభివృద్ధి తన వల్లేనంటూ బీరాలు పలుకుతున్నారని పేర్కొన్నారు. తాడేపల్లి నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి పాలన, చంద్రబాబు వ్యవహారశైలీపై విరుచుకుపడ్డారు. 2003-04లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచే హైదరాబాద్‌లో నిజమైన అభివృద్ధి మొదలైందని పేర్కొన్నారు. కేసీఆర్ రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేయడంతో హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందిందని ప్రశంసించారు. కానీ చంద్రబాబు నిజాలను ఎప్పుడు అంగీకరించరని తెలిపారు. ఏపీ ఉద్యోగులకు బాబు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికలయ్యాక, ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ, ఐఆర్ గురించి, అనేక వాగ్దానాలు చేశారని గుర్తు చేశారు. ఉద్యోగులకు జీపీఎస్ లేదు. ఓపీఎస్ లేదని, ఉద్యోగులను మోసం చేసి వికృత ఆనందం పొందుతున్నారని ఆరోపించారు. ప్రతినెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు రావడం లేదని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో ఉద్యోగులకు 11 డీఏలు ఇచ్చిన ఘనత తమదేననని అన్నారు.



# అబుదాబిలో పలువురు

## పారిశాపారిశ్రామికవేత్తలతో భేటీ

**అమరావతి:** రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనను కొనసాగిస్తున్నారు. రెండో రోజు పర్యటనలో భాగంగా గురువారం అబుదాబీలో పర్యటించారు. అబుదాబీలోని పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ విభాగాల ప్రతినిధులతో సీఎం నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. మొత్తం తొమ్మిది కీలక మీటింగ్‌లు, విజిట్‌లలో సీఎం చంద్రబాబు బృందం పాల్గొనుంది. ముఖ్యంగా పెట్టుబడులపై స్థానిక పారిశ్రామికవేత్తలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు.అబుదాబీ నేషనల్ ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, అబుదాబీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ అహ్మద్ జైసిమ్ అల్ జాబీ, జీ 42 సీఈఓ మన్సూర్ అల్ మన్సూరీ, అబుదాబీ ఇన్వెస్ట్‌మెంట్ విభాగం చైర్మన్ ఖలీఫా ఖౌరీతో చంద్రబాబు భేటీ కానున్నారు. ఈ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు, పారిశ్రామిక భాగస్వామ్యాలు, టెక్నాలజీ సహకారం వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి. అదే విధంగా లులూ గ్రూప్ సీఎండీ యూసఫ్ అలీ, అగితా గ్రూప్ సీఈఓ సల్మీన్ అల్ మెరీ, మస్దార్ సిటీ సీఈఓ మహ్మద్ జమీల్ అల్ రమాహిలతో సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశాలు జరపనున్నారు. ఈ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌లో రిటైల్, ఇంధనం, పర్యావరణ అనుకూల ప్రాజెక్టులలో పెట్టుబడులపై చర్చ జరగనుంది.అబుదాబీలోని యాస్ ఐల్యాండ్ పర్యాటక ప్రాజెక్టులను సందర్శించి, ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగ అభివృద్ధి దిశగా ఆలోచనలు పంచుకోనున్నారు. చివరిగా, భారత కౌన్సిల్ జనరల్ నివాసంలో ముఖ్యమంత్రి గౌరవార్థం ఏర్పాటు చేసిన విందుకు చంద్రబాబు హాజరుకానున్నారు.



# వర్ష ప్రభావ పరిస్థితులపై చంద్రబాబునాయుడు ఆరా

**దుబాయ్ నుంచి మరోమారు సీఎం టెలికాన్ఫరెన్స్**

**జిల్లాలకు రూ.1 కోటి చొప్పున అత్యవసర నిధుల మంజూరు**

అమరావతి: దుబాయ్ పర్యటనలో బిజీబిజీగా ఉన్నప్పటికీ రాష్ట్రంలో వర్ష ప్రభావ పరిస్థితులపై ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరా తీస్తున్నారు తాజాగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై దుబాయ్ నుంచి అధికారులతో మరోమారు సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు, సీఎస్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడారు. వర్ష ప్రభావిత నెల్లూరు, ప్రకాశం, కడప, తిరుపతి, అన్నమయ్య జిల్లాల పరిస్థితిపై ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు రూ.2 కోట్ల చొప్పున, మిగతా వర్ష ప్రభావిత జిల్లాలకు రూ.1 కోటి చొప్పున అత్యవసర నిధుల మంజూరుకు సీఎం ఆదేశాలు జారీ చేశారు.వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని సూచనలు చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. రెవెన్యూ, డిజాస్టర్, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, ఆర్ అండ్ బి విద్యుత్ శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు సీఎం. లోతట్టు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. రిలీఫ్ కేంద్రాల్లో బాధితులకు నాణ్యమైన ఆహారం, పిల్లలకు పాలు అందించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఇప్పటికే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్టు సీఎంకు కలెక్టర్లు వివరించారు. కాలువ, చెరువు గట్లకు గండ్లు పడకుండా బలహీనంగా ఉన్న చోట్ల పటిష్ట పరచాలని.. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. పంట నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.

# మత్స్యకారులను క్షేమంగా తీసుకువస్తాం



**బాధిత కుటుంబాలకు పూర్తి భరోసా**

**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

విజయనగరం:బంగ్లాదేశ్ నేవీ సిబ్బందికి పట్టుబడిన ఎనిమిది మంది జిల్లా మత్స్యకారుల ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గురువారం ప్రకటన విడుదల చేశారు. బాధిత కుటుంబాలకు పూర్తి భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాకు చెందిన మత్స్యకారులను క్షేమంగా తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే విదేశాంగ శాఖ మంత్రితో సంప్రదింపులు జరిపామని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ ఎంబసీతో నిరంతర సంప్రదింపులు, నిశిత పరిశీలన చేస్తున్నామని తెలిపారు. సముద్ర భద్రత, చట్టం, రక్షణ వ్యవహారాలు చూసే కోస్ట్ గార్డ్ వ్యవస్థతో ఈ సమస్యపై మాట్లాడామని రామ్మోహన్ నాయుడు లేఖలో వివరించారు. బంగ్లాదేశ్ కోస్టు గార్డుల చెరలో విజయనగరం జిల్లాకు చెందిన 8 మంది మత్స్యకారులు చిక్కుకున్నారు. పూసపాటిరేగ మండలం తిప్పలవలస, భోగాపురం మండలంలోని కొండ్రాజుపాలెం గ్రామాలకు చెందిన వీరు బ్రతుకుదెరువు కోసం వైజాగ్ కు వలస వెళ్లారు. సముద్రంలో చేపల వేట కొనసాగిస్తూ అక్కడే జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 13న విశాఖ చేపలరేవు నుంచి మరబోటుపై సముద్రంలోకి వేటకు వెళ్లారు. ఈ నెల 14న అర్ధరాత్రి 2 గంటల సమయంలో వారు దారితప్పి బంగ్లాదేశ్ కోస్టు గార్డ్ పరిధిలోకి ప్రవేశించారు.



# అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రపదేశ్

## పూర్వోదయ పథకం ద్వారా తీరప్రాంతంలో మరింత అభివృద్ధి

### నీతి ఆయోగ్ సిఇఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం

అమరావతి:దేశ తూర్పు తీరంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రపదేశ్ ముందుందని పూర్వోదయ పథకం ద్వారా తీరప్రాంతంలో మరింత అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని నీతి ఆయోగ్ సిఇఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు.పూర్వోదయ పథకం మరియు విశాఖపట్నం గ్రోత్ హబ్ పై గురువారం ఎపి సచివాలయంలో నీతి ఆయోగ్ సిఇఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో సమావేశమై చర్చించారు.ఈసందర్భంగా నీతి ఆయోగ్ సిఇఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో పలు ఓడరేవులు ఉన్నప్పటికీ ప్రత్యేకంగా ఒక కంటైనర్ మెగాపోర్టు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆదిశగా తగిన ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి సూచించారు.అదే విధంగా రానున్న చీఫ్ సెక్రటరీల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తీసుకుం టున్న వినూత్న పథకాలపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చేందుకు వీలుగా తగిన నివేదికను సిద్ధం చేసుకోవాలని సిఎస్ విజయానంద్ కు ఆయన సూచించారు .అనంతరం విశాఖపట్నం ,అమరావతి ,తిరుపతి గ్రోత్ కారిడార్ల ఏర్పాటు తద్వారా జరిగే అభివృద్ధి ప్రయోజనాలపై ఆయన చర్చించారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ విశాఖపట్నం గ్రోత్ హబ్ పనులు వేగవంతం చేసేందుకు ప్రత్యేకంగా ఒక అధికారిని ఇన్చార్జిగా నియమించడం జరుగుతుందని చెప్పారు .రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులను వేగవతంగా ముందుకు తీసుకువెళ్ళడం తోపాటు అనేక నూతన ప్రాజెక్టులు,పరిశ్రమలు ఏర్పాటు అయ్యే లా ప్రభుత్వం పెద్దఎత్తున ప్రయత్నాలు చేస్తోం దని వివరించారు.కేంద్రం నుండి వివిధ ప్రాజెక్టులు, పథకాలకు సకాలంలో తగిన నిధులు మంజూరు అయ్యేలా కృషి చేయడం జరుగుతోందని కేంద్రం నుండి తగిన నిధులు మంజూరు అయ్యేలా నీతి ఆయోగ్ సిఫార్సు చేయాలని సిఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ సిఇఓ సుబ్రహ్మణ్యంకు విజ్ఞప్తి చేశారు. కాగా పూర్వోదయ అనేది దేశ తూర్పుతీరంలోని ఆంద్రప్రదేశ్,ఒడిస్సా,పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్,బీహార్ ఐదు రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఒక వినూత్న పథకం.ఇది సాంస్కృతిక వారసత్వం మరియు సహజ వనరులను ఉపయోగించుకోవడం,కొత్త మౌలిక సదుపాయాలను సృష్టించడం,ఉపాధిని సృష్టించడం మరియు స్థిరమైన ఆర్థికవృద్ధిని ప్రోత్సహించడం ద్వారా తూర్పు భారతదేశాన్ని జాతీయ పురోగతికి కీలకమైన చోదకంగా మార్చాలనే లక్ష్యంతో పూర్వోదయ పథకాన్ని చేపట్టడం జరిగింది.దీనిద్వారా ెపద్దఎత్తున రహదారులు వంతెనలు,విమానాశ్రయాలు,విద్యుత్ ప్లాంట్లు వంటి ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టడం జరుగుతుంది.ఈ ప్రాజెక్టులు ప్రాంతీయ కనెక్టివిటీని మెరుగుపరచడానికి,పారిశ్రామికాభివృద్ధికి మరింత దోహద చేస్తాయి.అంతేగాక పూర్వోదయ విద్యా మరియు నైపుణ్య-అభివృద్ధి సంస్థలను బలోపేతం చేయడానికి ప్రాధాన్యత ఇస్తుంది.అర్హత కలిగిన శ్రామిక శక్తిని సిద్ధం చేయడానికి ఐఐటి ఇతర నైపుణ్య-శిక్షణా కేంద్రాల్లో సామర్థ్య విస్తరణ కూడా దోహదపడుతుంది.

# కొనసాగుతున్న లోకేశ్ పర్యటన

### బుపా ఆసియా పసిఫిక్ చీఫ్‌తో భేటీ



మెల్‌బోర్న్: బ్రిటీష్ మల్టీనేషనల్ హెల్త్ కేర్ అండ్ ఇన్సూరెన్స్ సంస్థ బుపా ఆసియా పసిఫిక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీఓఓ) బిజల్ సెజ్ పాల్, దినేష్ కంతేటి లతో మంత్రి నారా లోకేశ్ మెల్‌బోర్న్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐటీ, డేటా సెంటర్ రంగాల్లో శరవేగంగా విస్తరిస్తున్న విశాఖలో బుపా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని కోరారు. గ్రామీణ డిజిటల్ ఆరోగ్య సేవల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని సూచించారు. బుపా సీఓఓ బిజల్ సెజ్ పాల్ మాట్లాడుతూ... లండన్ కేంద్రంగా పనిచేస్తున్న తమ సంస్థకు 190 దేశాల్లో 38 మిలియన్ల కస్టమర్లు ఉన్నారని తెలిపారు. ఆరోగ్య బీమా, డిజిటల్ ఆరోగ్య సేవలతో పాటు యూకే, ఆస్ట్రేలియా, స్పెయిన్‌లో వృద్ధుల సంరక్షణ కోసం కేర్ హోమ్‌లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలపై ఉన్నతస్థాయి బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. విక్టోరియా రాష్ట్ర పర్యావరణ, టూరిజం, స్పోర్ట్స్ శాఖల మంత్రి స్టీవ్ డిమోపౌలోస్‌తో మంత్రి నారా లోకేశ్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వారసత్వ పర్యాటకంలో విక్టోరియా ప్రపంచ ప్రసిద్ధి చెందిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పాపికొండలు, విశాఖ బీచ్ వంటి సుందరమైన ప్రదేశాలు ఉన్నాయని, గ్రేట్ ఓషన్ రోడ్ తరహా పర్యావరణ బ్రాండింగ్‌కు విక్టోరియా నైపుణ్యాన్ని ఏపీకి అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖతో కలిసి హెరిటేజ్ టూరిజం, మార్కెటింగ్, ఎకో సర్టిఫికేషన్‌పై పని చేయాలన్నారు. ఏపీలో 1053 కి.మీ సువిశాల తీరం ఉందని, విక్టోరియా పోర్టు ఫిలిప్ బే ప్రాజెక్టు తరహాలో వాతావరణ సాంకేతికతను ఉపయోగించి ఏపీలో తీరప్రాంత స్థితిస్థాపకతపై ఉమ్మడి పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. విక్టోరియాలోని ఆఫ్ షోర్ విండ్, సోలార్ రెన్యువబుల్ ప్రాజెక్టులను విజయవంతంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏపీ యువతకు గ్రీన్ జాబ్స్‌పై స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలకు సహకారం అందించాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

## హైదరాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

హైదరాబాద్: నగరంలోని బండ్లగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీగా గంజాయి పట్టుబడింది. గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.2.7 కోట్ల విలువైన 908 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేశారు. ఈ వ్యవహారంపై సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. గంజాయి సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేశామన్నారు. బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న నిందితుల్ని అరెస్టు చేశామని.. సుమారు 908 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని.. బహిరంగ మార్కెట్లో దీని ధర రెండు కోట్ల 70 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఒడిశాలోని మల్కన్‌గిరి ప్రాంతం నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్ర నాసిక్ వైపు రవాణా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఏ1 మొహమ్మద్ కలీం ఉద్దీన్ డ్రైవర్ / గంజాయి ట్రాన్స్‌పోర్టర్, ఏ2 షేక్ సోహైల్, ఏ3 మొహమ్మద్ అఫ్జల్ ఏ అబ్బులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన రహమాన్, ఒడిస్సాకు చెందిన జిథు , శ్రీకాకుళానికి చెందిన సురేష్, మహారాష్ట్రకు చెందిన మహేష్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు చెప్పారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందన్నారు. మహారాష్ట్రకు చెందిన మహేష్ గంజాయిని కొనుగోలు చేస్తున్నాడని తెలిపారు. ఒడిశా రాష్ట్రంలోని మల్కనగిరిలో మారుమూల అటవీ ప్రాంతంలో సురేష్ , జిథు గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్రలో వివిధ ప్రాంతాలకు సరఫరా చేయడానికి ప్లాన్ చేశారని.. గంజాయి సరఫరాలో రెహమాన్ ప్రధాన రవాణాదారుడుగా వ్యవహరిస్తున్నాడని చెప్పారు. రిసీవర్ మహేష్ ఒడిశాలోని జిథు, సురేష్ వద్ద గంజాయి సేకరించారన్నారు. ఐషర్ డీసీఎం ట్రాన్స్‌పోర్ట్ వాహనం, నాలుగు మొబైల్ ఫోన్లను సీజ్ చేశామని చెప్పారు. గంజాయిని (28) హెచ్‌డీపీఈ సంచుల్లో నింపి, వాటిని జీడిపప్పు కింద దాచిపెట్టి టార్పాలిన్‌తో కప్పి రవాణా చేస్తున్నారని వివరించారు. హైదరాబాద్ మీదుగా నాసిక్, మహారాష్ట్ర వైపు రవాణా చేస్తున్నారన్నారు. పక్కా సమాచారంతో బండ్లగూడ వద్ద సోదాలు చేయగా గంజాయి పట్టుబడిందన్నారు. ప్రధాన నిందితుడు సురేష్ ఒక్క ట్రిప్‌కు రూ. 3 నుంచి 5 లక్షల పారితోషికం ఇస్తానని రెహమాన్‌కు ఆఫర్ చేశాడని.. అందుకే గంజాయి సరఫరాకి దాంతో రెహమాన్ అంగీకరించాడన్నారు. నిందితులంతా చిన్ననాటి స్నేహితులుగా దర్యాప్తులో తేలిందని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ పేర్కొన్నారు.

## కాకినాడ బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడి ఆత్మహత్య

అమరావతి: కాకినాడ జిల్లా తుని జగన్నాథగిరి గురుకుల పాఠశాలలో చదువుతున్న బాలికపై నిన్న నారాయణరావు అనే వ్యక్తి లైంగిక దాడికి ప్రయత్నించాడు. నిందితుడు తాను బాలికకు తాతయ్యనని చెప్పి పాఠశాల నుంచి తీసుకెళ్లాడు. తోటలోకి తీసుకెళ్లగా, స్థానికుడు నిలదీయడంతో ఈ విషయం బయటపడింది. బాధితురాలి బంధువుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. న్యాయమూర్తి ముందు హాజరు పరిచేందుకు రాత్రి తీసుకువెళుతుండగా టాయిలెట్ వస్తుందని చెప్పిన నారాయణరావు.. చెరువులో దూకాడు. రాత్రంతా వెతికినా డెడ్ బాడీ దొరకలేదు. ఉదయం ఫైర్ , పోలీస్ సిబ్బంది గజ ఇతగాళ్లతో వెతకగా బాడీ దొరికింది. నారాయణరావు చేసిన తప్పుకి పశ్చాత్తాపంతో సిగ్గుపడి ఆత్మహత్య ప్రయత్నం చేసి ఉండొచ్చు లేదా అనుకోకుండా చెరువులో పడిపోయి ఉండొచ్చు అని భావిస్తున్నాం అన్నారు పోలీసులు. స్కూల్ ఎదుట ఆందోళనకు దిగిన బాలిక బంధువులు తాతయ్యనని చెబితే ఎలా పంపించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు స్కూల్ ప్రిన్సిపాల్‌ను కూడా విచారించారు.

## బాలికపై అత్యాచారం కేసులో నిందితుల అరెస్టు

అమరావతి: సాంఘిక సంక్షేమ వసతి గృహంలో బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితులు పాము అజయ్‌తోపాటు అతని స్నేహితుడు కె. సత్యస్వరూప్‌ను అరెస్ట్ చేసినట్లు రాజమండ్రి సౌత్ జోన్ డీఎస్పీ భవ్య కిషోర్ వెల్లడించారు. గురువారం విలేకర్లతో ఆమె మాట్లాడుతూ.. నిందితుడు అజేయ్ ఐటీఐ చదివాడని తెలిపారు. అతడు ఉత్సవాలు, ఊరేగింపుల్లో గారడీ డాన్సులు చేస్తుంటాడని వివరించారు. నిందితుడు అజయ్‌పై ఇప్పటికే ఆలమూరు పోలీసుస్టేషన్‌లో పలు కేసులు నమోదై ఉన్నాయన్నారు. నిందితుడికి సహకరించిన సత్య స్వరూప్ రావులపాలెంలో సెలూన్ నడుపుతున్నాడని చెప్పారు. అక్టోబర్ 20వ తేది సాయంత్రం 5 గంటలకు దీపావళి వేడుకల కోసం క్రాకర్స్ కొనుక్కోవటానికి బాలిక హాస్టల్ నుంచి బయటకు వచ్చిందన్నారు. ఆ బాలికను బైక్‌పై నిందితులు రైల్వే స్టేషన్ సమీపంలోని లాడ్జిలోకి తీసుకు వెళ్లారని పేర్కొన్నారు. అనంతరం ఆ బాలికపై అజయ్ అత్యాచారానికి పాల్పడ్డారన్నారు. ఆ తర్వాత ఆమెను హాస్టల్ వద్ద దింపి వెళ్లిపోయారని చెప్పారు. ఈ కేసులో నిందితులపై కిడ్నాప్, అత్యాచారం, పోక్సో కేసులు నమోదు చేసినట్లు డీఎస్పీ భవ్య కిషోర్ వివరించారు.

## ప్రజలు కోరుకుంటే రాజకీయ పార్టీగా మారొచ్చు

యాదగిరిగుట్ట: రాష్ట్రంలో 19 ఏళ్ల క్రితం ఎన్జీవోగా పుట్టిన తెలంగాణ జాగృతి సంస్థ ప్రజలు కోరుకుంటే రాజకీయ పార్టీగా మారొచ్చని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవిత అన్నారు. తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీన రసింహస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైకుంఠ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ జాగృతి సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ గా ఉన్నా ప్రజల సమస్యలపై గళ మెత్తిందన్నారు. ఇకపైనా అదే వైఖరిని కంటిన్యూ చేస్తామని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజల తరపున మాట్లాడామని, ఏం చేస్తే ప్రజలకు మంచి జరుగుతుందో తెలంగాణ జాగృతి తన గళాన్ని వినిపించిందని అన్నారు. ప్రజల తరపున పోరాడాలంటే రాజకీయ పార్టే కానవసరం లేదన్న ఆమె.. కానీ ప్రజలు కోరుకుంటే మాత్రం తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారవచ్చని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్నాయన్నారు. తెలంగాణ జాగృతి కూడా రాజకీయపార్టీగా మారడం కూడా పెద్ద విషయం కాద న్నారు. కానీ సమయం, సందర్భంగా వచ్చిన ప్పుడు జాగృతి సంస్థ కూడా రాజకీయ పార్టీగా ఆవిర్భవించవచ్చని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల వల్ల ప్రజలకు మంచి జరగాలనేది తమ సంకల్పమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసమే ఈ నెల 25న నిజామాబాద్ లో తెలంగాణ జాగృతి జనం బాట యాత్రను ప్రారంభించి నాలుగు నెలల పాటు నిర్విరామంగా కొనసాగించనున్నట్లు వెల్లడించారు. అందరి సలహాలు, సూచనలతో యాత్రను నిర వ్వహిస్తున్నట్టు చెప్పారు.

## అధికారులపై ఒత్తిడితోనే వీఆర్ఎస్‌లు : ఎంపీ లక్ష్మణ్

హైదరాబాద్: రేవంత్‌రెడ్డి పాలనలో ఐఏఎస్ అధికారులు భయపడుతూ ఉద్యోగాలు చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ ఆరోపించారు. వారి స్వార్థం కోసం అధికారులపై ఒత్తిడి తేస్తున్నారని మండిపడ్డారు. ఇదివరకు ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు లేవని పేర్కొన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ వీఆర్ఎస్ తీసుకోవడం రాష్ట్ర ప్రభుత్వ వ్యవహార శైలిపై అనుమానాలకు తావిస్తోందని అన్నారు. రిజ్వీ ఎందుకు వీఆర్ఎస్ తీసుకోవాల్సి వచ్చిందో రాష్ట్ర ప్రభుత్వం జవాబు చెప్పాలని డాక్టర్ లక్ష్మణ్ ప్రశ్నించారు. 'మంత్రులు ఒత్తిడికి లొంగకపోతే వాళ్లని బలి చేస్తారా..?' అని ఆయన దుయ్యబట్టారు. 'మీ స్వార్థం కోసం అధికారులని వేధిస్తారా..?' అని లక్ష్మణ్ ఘాటుగా విమర్శించారు. ఇంకా విచారణ పేరుతో సీనియర్ ఐఏఎస్ అధికారిని వేధించడం తగదని ఆయన హితవు పలికారు. ఒకవేళ తప్పుచేసి ఉంటే ఇన్నిరోజులు ఎందుకు మాట్లాడలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని, మంత్రులను ఆయన నిలదీశారు.

## వచ్చే మూడ్రోజుల్లో భారీ వర్షాలు

హైదరాబాద్: తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాబోయే 12గంటల్లో ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలను ఆనుకొని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ఆ తర్వాత 12గంటల్లో ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల మీదుగా కదిలే అవకాశం ఉందని చెప్పింది. గురువారం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నా గర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయని తెలిపింది. శుక్రవారం ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పే ర్కొంది. కొత్తగూడెం, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని తెలిపింది. శనివారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు.. భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నా రాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురిసే ఛాన్స్ ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యం



అని కేసీఆర్ అన్నారు. సమావేశంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జూబ్లీహిల్స్ అభ్యర్థి సునీత, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, సీనియర్ నేతలు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి హయాంలో తెలంగాణ గుల్ల అయిందని ఆక్షేపించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై పార్టీ శ్రేణులకు గులాబీ బాస్ దిశానిర్దేశం చేశారు. రెండు గంటలకి పైగా ఈ సమావేశం కొనసాగింది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహంపై మార్గనిర్దేశం చేశారు కేసీఆర్. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో డివిజన్ల వారీగా ఇప్పటివరకూ జరిగిన ప్రచార సరళిని అడిగి తెలుసుకున్నారు కేసీఆర్. మాగంటి గోపీనాథ్ చనిపోయారని.. ఈ క్రమంలో ఉపఎన్నిక అనివార్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బాధను దిగమింగుకుని ధైర్యంగా ఎన్నికలను ఎదుర్కోవాలని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, పార్టీ కేడర్‌కి సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకుని ముందుకెళ్లాలని నేతలకు సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ప్రజల్లో వ్యతిరేకత ఉందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఉప ఎన్నికలో బీఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు కేసీఆర్. కాంగ్రెస్ ఇచ్చిన హామీల బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ పంచాలని ఆజ్ఞాపించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ ఆగమైందని విమర్శించారు. ఆగమవుతున్న తెలంగాణని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదలను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజల్లో విస్తృతంగా కాంగ్రెస్ వైఫల్యాలపై చర్చ జరగాలని ఆదేశించారు కేసీఆర్ .జూబ్లీహిల్స్

బైపోల్స్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో మెజారిటీపై ఫోకస్ పెట్టాలని బీఆర్ఎస్ నేతలకు కేసీఆర్ సూచించారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలను కాపాడుకోవడానికి జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్‌ని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో ఆర్థిక వ్యవస్థ దిగజారిందని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మాయమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ దుష్టపాలనపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని బీఆర్ఎస్ నేతలకి సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం ప్రభావం.. జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తే.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు తమ వైపే ఉంటారని కేసీఆర్ జోస్యం చెప్పారు.

# రేవంత్ పాలనలో దర్జాగా సెటిల్‌మెంట్లు



హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో కేవలం సెటిల్‌మెంట్లు తప్ప ఏమీ నడవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒక మంత్రి ఇంటికి టాస్క్ ఫోర్స్ పోలీసులను ముఖ్యమంత్రి పంపడం, నిందితుని స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని మాయమైపోవడం ఎప్పుడూ చూడలేదు. స్వయంగా ముఖ్యమంత్రి అనుచరుడు, ఆప్తుడు రోహిన్ రెడ్డి బెదిరించారని, తుపాకీ రేవంత్ రెడ్డే ఇచ్చిండని మంత్రి కుమార్తె చెప్పారన్నారు. ముఖ్యమంత్రే తుపాకీ ఇచ్చి పంపించాడని ఆరోపణ చేసినప్పుడు, సీఎం సిగ్గు లేకుండా మౌనంగా ఉన్నాడని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి సిగ్గు ఉంటే కనీసం ఈ అంశంపైన స్పందించాలని డిమాండ్‌చేశారు. రేవంత్ రెడ్డి వంటి బలహీన ముఖ్యమంత్రిని ప్రపంచంలో ఎప్పుడూ చూడలేదని, స్వయంగా నీపైన మంత్రి బిడ్డే ఆరోపణలు చేస్తే ఆ మంత్రినీ పక్కకు జరపలేవు. స్వయంగా నీ మంత్రులు మీపై ఆరోపణలు చేస్తున్నా కనీసం వారిని ముట్టుకోలేని బలహీన ముఖ్యమంత్రివి అని ధ్వజమెత్తారు. తన పరిపాలన పైన, మంత్రుల పైన ఎలాంటి పట్టు లేదని తేలిపోయిందన్నారు. దావూద్ ఇబ్రహీం లాంటి ముఖ్యమంత్రిని తరిమేసుకుంటేనే తెలంగాణకు పట్టిన శనిపోతుందన్నారు. కాంగ్రెస్ అవినీతికి ప్రభుత్వ అధికారులు కూడా భయపడుతున్నారని అన్నారు. వీరి వాటాల పంచాయతీలో మాకు భాగస్వామ్యం వద్దు, మాకు సంబంధం లేదంటూ అధికారులు పారిపోతున్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను తప్పుడు పనులు చేయమని వేధించడం వల్లనే వారు వాలంటరీ తీసుకుంటున్నారని ఆరోపించారు. మంచి అధికారులు కూడా పారిపోయేలా చేసే దండుపాళ్యం ముఠా రాష్ట్రంలో ఉందని హెచ్చరించారు. తను చెప్పిన పని చేయలేదని చెప్పి సీనియర్ ఐఏఎస్ రిజ్వీ వీఆర్ఎస్ తీసుకుంటే కూడా, ఆయన రాజీనామా ఆమోదించవద్దని జూపల్లి కృష్ణారావు కోరారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలకు, అక్రమాలకు భాగస్వాములు అయితే, అధికారులు వత్తాసు పలికితే గతంలో మాదిరి జైలుకు వెళ్లవలసి వస్తుందని హెచ్చరించారు. గతంలో మాదిరి అధికారులకు శిక్ష కూడా పడుతుందని పేర్కొన్నారు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అవినీతి విలయతాండవం చేస్తున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి వేల కోట్లు సంపాదిస్తుంటే, మేము వందల కోట్లయినా సంపాదించవద్దా అని మంత్రులు పోటీ పడుతున్నారన్నారు. గన్నులు పెట్టి బెదిరించడంతో ఇందిరమ్మ రాజ్యంలో వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలు చేసుకోలేకపోతున్నారని తెలిపారు. పారిశ్రామికవేత్త నెత్తిన గన్ను పెట్టి బెదిరించారు అని పోలీసులు వెతుకుతున్న నిందితుడిని అరెస్టు చేయొద్దంటూ మంత్రిగారి కుమార్తె ఆపితే.. స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని వెళ్ళిపోయినా ఇప్పటిదాకా ఎలాంటి చర్యలు ఎందుకు లేవని నిలదీశారు. రెండు మూడు రోజులపాటు తిట్టుకొని సిగ్గు లేకుండా ముఖ్యమంత్రి, మంత్రి ఇద్దరు కలిసి శాలువాలు కప్పుకుని స్వీట్లు పంచుకున్నారని మండిపడ్డారు. వాటాల పంచాయితీ, అవినీతి సొమ్ముల పంపకాలు, టెండర్ల రిగ్గింగ్ ఇవన్నీ కూడా కాంగ్రెస్ ఇంటి పంచాయతీ లెక్క మారిపోయాయన్నారు. రాష్ట్రంలో మాఫియా రాజ్యమేలుతుంటే, మంత్రులు, ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఇంత రాచకం కొనసాగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారు?. పరిశ్రమల యజమానులకు తుపాకీలు పెట్టినప్పుడు, వాటాల పంచాయతీతోనే మంత్రులు బజారుకెక్కినప్పుడు, సీనియర్ అధికారులు పారిపోతుంటే.. రాష్ట్రంలోని పోలీసు యంత్రాంగం ఏం చేస్తున్నది? అని ప్రశ్నించారు. పోలీసులు మాత్రం గన్ ఇచ్చింది కొండా మురళి, బెదిరించింది కొండా సురేఖ, ఓఎస్డీ సుమంత్ అని చెప్తున్నారని, రెండు అంశాల్లో కూడా బెదిరింపులు గన్నుతో జరిగాయనేది వాస్తవం. కానీ ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో రాష్ట్ర డీజీపీ ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. మా కార్యకర్తలను జైల్లో పెట్టిన పోలీసులు, కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రయోజనం చేకూర్చేలా పనిచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని కొంతమంది పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల కన్నా దారుణంగా పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నిజంగా డీజీపీకి నిజాయితీగల పేరు ఉంటే గన్నుల బెదిరింపు వ్యవహారంలో చర్యలు తీసుకుని తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ అంశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డిని విచారణ చేసి ఆయన అభిప్రాయాన్ని రికార్డు చేయాలని కోరారు. సుమంత్‌ను విచారించి నిజానిజాలు బయటపెట్టాలన్నారు. ఈ మొత్తం గన్నుతో గురిపెట్టిన సంఘటనలో కచ్చితంగా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి సోదరుడు 15 ఎకరాలు, కొండా సురేఖ 15 ఎకరాలు తీసుకొని మొత్తం 30 ఎకరాల భూమి పంచాయితీ పెట్టుకున్నారు మంచిరేవులలో. ఈ భూమి మొత్తం నాకు కావాలంటే, నాకు కావాలి అని మంత్రి, రేవంత్ రెడ్డి, కొండా సురేఖ కొట్లాడుతున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా మొత్తం బయటపెట్టుకొని తిరిగి రాష్ట్రానికి ఏం సందేశం ఇస్తుంది కాంగ్రెస్ పార్టీ?. గతంలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కుక్కలు చింపిన విస్తరులా చేస్తారు అని. మంత్రులు కాంట్రాక్టులు, కమిషన్ల వ్యవహారాన్ని ఇంటి పంచాయితీగా మార్చారు. పొంగులేటి నా టెండర్లలో తలదూర్చారని మంత్రి కూతురు స్వయంగా చెప్పింది. బెదిరింపులు, టెండర్ల రిగ్గింగు ఇంత బహిరంగంగా దేశ చరిత్రలో ఏనాడు జరగలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఫోన్ చేశాను అనే మంత్రి కూతురు చెప్పినప్పుడు, ఉత్తమ్ కుమార్ రెడ్డిని పిలిచి పోలీసులు విచారించరా?. ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలోని దక్కన్ సిమెంట్ కంపెనీ యజమానిపైన గన్ను గురిపెట్టినప్పుడు కనీసం ఉత్తమ్ కుమార్ రెడ్డిని, రోహిన్ రెడ్డిని, సుమంత్‌ను ఎవర్ని కూడా పోలీసులు విచారించలేదు. ఇంత దారుణంగా బహిరంగంగా అవినీతి అంశంపైకి వచ్చినా, బెదిరింపులు బయటపడినా బీజేపీ నేతలు స్పందించడం లేదు. తెలంగాణలో బీజేపీ-కాంగ్రెస్ జాయింట్ వెంచర్ పరిపాలన నడుస్తున్నది. బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు, అమిత్ షా వంటి వాళ్ళు ఎవరు కూడా మాట్లాడడం లేదు. కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు కూడా మౌనంగా ఉన్నాయి. అందుకే తెలంగాణ రాష్ట్రాన్ని బీజేపీ ఏమాత్రం కాపాడలేదని మేము చెప్తున్నాం. కాంగ్రెస్ పరిపాలనలో పరిపాలన లేదు, ప్రజా పాలన లేదు. కేవలం అరాచకాలు, అవినీతి, బెదిరింపులు, కమీషన్లు, టెండర్ల రిగ్గింగ్ అన్నీ నడుస్తున్నాయి.

# వైకాపాపై విమర్శలు చేసి ..ఇప్పుడు చేస్తున్నదేమిటి

**రాజమండ్రి:** వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా నకిలీ మద్యం విచ్చలవిడిగా విక్రయిచారని ఎండగట్టిన టిడిపి, ఇతర కూటమి నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత తామేమీ తీసిపోమన్నట్టు వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే నకిలీ మద్యం గుట్టురట్టు అవడంతో అధికార పార్టీ పరిస్థితి పరనింద, ఆత్మస్తుతిలా మారింది. అధికార టిడిపిలో మద్యం సిండికేట్ వ్యవహారం కలకలం రేపింది. ఈ వ్యాపారంలో కొంతకాలంగా గుట్టుచప్పుడు కాకుండా చేస్తున్న అక్రమ వ్యవహారాలు తాజాగా మరోసారి వెలుగులోకి వచ్చాయి. సిటీ ఎంఎల్ఎకు అత్యంత సన్నిహితులలో ఒకరైన ఆ పార్టీ సిటీ ఇన్‌ఛార్జి మజ్జి రాంబాబు సిండికేట్ సభ్యునితో మాట్లాడిన ఫోన్ సంభాషణ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సంభాషణలో నగరం, రూరల్‌లో మద్యం సరఫరా, అక్రమ అమ్మకాలు, పర్మిట్‌లపై సిండికేట్ నిర్ణయాలు, మద్యం బాటిల్‌పై ధరలు ఎలా పెంచాలి, బెల్ట్ షాపులు ఎలా నిర్వహించాలి, ఎక్సైజ్ అధికారులకు లంచాలు ఎలా ఇవ్వాలి, ఎవరికి ఎంత శాతం ఇవ్వాలి, ఎలా అడ్డగోలుగా అధిక ధరలకు అమ్మకాలు కొనసాగించాలి అనే అంశాలతో పాటు ఎక్సైజ్ శాఖ పోలీసులు కేసులు పెడితే సామూహికంగా ఎలా ఎదుర్కోవాలి వంటి అంశాలపై ఏకంగా బైలా రాసుకుంటామని సెలవిచ్చారు. రాజమహేంద్రవరం అర్బన్, రూరల్‌కు సంబంధించి 39 షాపు నిర్వాహకులు, యజమానులు సమావేశానికి హాజరు కావాలని ఆ సంభాషణ సారాంశం. జిల్లావ్యాప్తంగా 125 వైన్‌షాపులకు, మరో 25 బార్ అండ్ రెస్టారెంట్‌లకు దశలవారీగా ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన విషయం విదితమే. గడిచిన ఏడాది కాలంగా ఈ షాపులకు అనుబంధంగా బెల్ట్‌షాపులు నిర్వహించి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారనేది సుస్పష్టం. ఈ అక్రమాలకు భరోసా ఇచ్చేలా అధికార పార్టీ నేత తెలపడం చర్చనీయాంశంగా మారింది. పాలక పెద్దల కనుసన్నలలోనే పాలక పెద్దల కనుసన్నల్లోనే మద్యం సిండికేట్ అక్రమాలకు తెరలేపుతోందనేది సుస్పష్టం. తాజా ఘటనతో పార్టీ ప్రతిష్ట దెబ్బతినడం ఖాయమని తేటతెల్లమవుతోంది. ఈ నేపథ్యంలో మజ్జి రాంబాబు ఫోన్ సంభాషణ తనదు కాదంటూ సమాధానం ఇచ్చారా.. అనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. అదే నిజమైతే ఎవరనేది వెల్ల డించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. టిడిపి సిటీ అధ్యక్షునిగా ప్రకటిం చినప్పటికీ మజ్జి రాంబాబు ఇంకా ప్రమాణస్వీకారం చేయలేదు. నగర ఎంఎ ల్ఎకు అత్యంత సన్ని హితుడు కావడంతో ఆయనపై రాజకీయ దురుద్దేశంతో ఇటువంటి కుట్ర చేశారని టిడిపి నేతలు ఆరోపిస్తున్నారు. మద్యం మాఫియాతో లింకులు కలిగి ఉంటే ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందా లేదా అని ప్రశ్న తలెత్తుతోంది. మద్యం సిండికేట్ ఇష్టారాజ్యం రాజకీయ పెద్దల కనుసన్నలలోనే మద్యం సిండికేట్ అక్రమాలకు తెరలేపుతోందని సుస్పష్టం. ఈ ఉదంతంపై తొలుత మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఈ ఆడియోను బహిర్గతం చేయడంతో పాటు మరుసటి రోజు పోలీసు ఉన్నతాధికారులను కలిసి సిండికేట్ అక్రమాలపై ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మజ్జి రాంబాబు సైతం మీడియా ముందుకు వచ్చి తాను మాట్లాడలేదని ఏఐ టెక్నాలజీని వినియోగించుకుని తనపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ వాపోయారు. తన రాజకీయ భవిష్యత్తుపై దురుద్దేశంతోనే మార్గాని భరత్ రామ్ ఇటువంటి చర్యలకు పాల్పడ్డారంటూ ఆరోపించారు. ఈ సమావేశం నిర్వహించిన హోటల్లోనే మద్యం సిండికేట్ సైతం సమావేశం అయింది.

# రాష్ట్రంలో పలు జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలపై దుబాయ్ నుంచి వర్షం ప్రభావిత జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

## భారీ వర్షాలను నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండి మందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,అక్టోబర్, 23**




: జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దుబాయ్ నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్ష%శీ% ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. తిరుపతి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు టెలి కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. వర్ష%శీ% ప్రభావిత ప్రాంతాలైనా గుంటూరు, బాపట్ల, నెల్లూరు, ప్రకాశం, కడప, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, అనంతపురం, కర్నూలు జిల్లాలలో మందస్తు చర్యలు తీసుకోవాలని వర్షం ప్రభావిత జిల్లాల కలెక్టర్లను, ఎస్పీలను ఆదేశించారు. వర్ష ప్రభావిత ప్రాంతాలలో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను పంపాలని సూచించారు. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చూడాలని అన్నారు. కాలువ, చెరువుగట్లకు గండ్లు పడకుండా బలహీనంగా ఉన్నచోట్ల పటిష్ట పరచాలని సూచించారు. జిల్లాలో వర్ష%శీ% వలన చెరువులు నిండిన తర్వాత ఆ నీటిని వృధా కాకుండా నిల్వ చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముఖ్యమంత్రికి వివరిస్తూ.. జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండేలా అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో భారీ వర్షం నేపథ్యంలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎక్కడ వర్షపు నీరు నిల్వ లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నీరు కలుషితం లేకుండా ఎప్పటికప్పుడు వాటర్ టెస్టింగ్ కూడా జరుపుతున్నామని తెలిపారు. ఎలాంటి సమస్యలు లేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో వర్షం వలన దెబ్బతిన్న రోడ్లు పరిస్థితి పై రాష్ట్ర ముఖ్యమంత్రి కి వివరించారు.

# గుంతలు తవ్వి వదిలేశారు...!

**సి.బెలగల్ ఉత్తేజిత న్యూస్ అక్టోబర్ 23**



సి.బెళగల్ మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుటనున్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడం కోసమని విద్యుత్ అధికారులు గుంతల తవ్వి వదిలేశారు. ప్రహరీ గోడ నిర్మాణం కోసమని ప్రధాన రహదారి ప్రక్కనే ఇసుక, కంకర వదిలేశారు. దీంతో మండల పరిషత్ కార్యాలయంకు రావడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ సి.బెళగల్ - ఎమ్మిగనూరు ప్రధాన రహదారి ఉండడంవల్ల, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ట్రాన్స్ఫార్మర్ వేరే చోటికి తరలించాలని గ్రామస్తులు ఇప్పటికే పలుమార్లు విద్యుత్ అధికారులకు వినతి పత్రాలు సమర్పించిన ఫలితం లేదు. రోడ్డు విస్తరణ పనులు చేపట్టే లోపు , విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ను చుట్టూ చేపడుతున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులు నిలిపివేసి, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను వేరే చోటికి తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

# గరుడవారధిపై సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, చక్కగా నిర్వహణ చేయండి.

**స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ కమిషనర్ ఎన్. మౌర్య.**

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, అక్టోబర్ 23.**

గరుడవారధిపై సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, డివైడర్ల మధ్య మొక్కల నాటి పచ్చదనం పెంచి చక్కగా నిర్వహణ చేయాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య స్మార్ట్ సిటీ అధికారులు, ఆఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై గురువారం అధికారులు, ఆయా సంస్థల ప్రతినిధులతో మేనేజింగ్ డైరెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గరుడ వారధి, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, తదితర ప్రాజెక్ట పురోగతిని ఆయా సంస్థల ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ గరుడవారధి రోడ్ల నిర్వహణ బాగా ఉండాలని, అలాగే ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. గరుడవారధి కింద డివైడర్ల మధ్య, కూడళ్లలో పచ్చదనం పెంచేలా మొక్కలు నాటాలని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. నగరంలో ఏర్పాటు చేస్తున్న సిసి కెమెరాల పనులు డిసెంబర్ నెల లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, స్మార్ట్ సిటీ జి. ఎం. చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఈ.ఈ. రవి, డిసిపీ ఖాన్, డి.ఈ.లు రాజు, శిల్ప, ఏసీపీ లు మూర్తి, మధు,ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానంతోనే ఆరోగ్యం పదిలం

## బోడబండ పుణ్యక్షేత్రం నందు కోదండ రామ పిరమిడ్ ధ్యాన మందిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్యాంబాబు.

## పిరమిడ్ నిర్మాణదాత శింగంశెట్టి గురునాథ్ కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే.

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**



ధ్యానంతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శామ్ బాబు తెలియజేశారు.గురువారం రోజున తుగ్గలి మండల పరిధిలోని గల ఉప్పర్ల పల్లె గ్రామ సమీపంలో గల బోడబండ పుణ్యక్షేత్రం నందు 60 లక్షల నిధులతో నిర్మించిన శ్రీ కోదండరామ పిరమిడ్ ధ్యాన మందిరాన్ని పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శ్యాంబాబు ప్రారంభించారు.ఉప్పర్లపల్లి గ్రామానికి విచ్చేసిన పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శాంబాబుకు ఉప్పర్లపల్లె సొసైటీ అధ్యక్షులు అప్పా వేణుగోపాల్,అప్పా ప్రభాకర్ లు పూల బోకేను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం బోడబండ పుణ్యక్షేత్రం నందు తిమ్మప్ప, పకీరప్ప తాతను దర్శించుకున్నారు. అనంతరం శింగంశెట్టి గురునాథ్ సొంత నిధులతో నిర్మించిన శ్రీశ్రీశ్రీ కోదండ రామ పిరమిడ్ ధ్యాన మందిరాన్ని ఎమ్మెల్యే కె.ఈ శ్యాం బాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం పిరమిడ్ ను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ధ్యానం చేయడం అలవర్చుకోవాలని తెలియజేశారు. ధ్యానం చేయడం జీవితంలో ఒక భాగం కావాలని సభాముఖంగా ఆయన తెలియజేశారు.అనంతరం ప్రజల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ధ్యాన పిరమిడ్ కేంద్రం నందు రెండు నిమిషాలపాటు ధ్యానాన్ని నిర్వహించారు.అనంతరం పిరమిడ్ ధ్యాన కేంద్రం నందు చైతన్య భగవద్గీత పుస్తకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు.చివరిగా శింగంశెట్టి గురునాథ్ దంపతులను ఎమ్మెల్యే శాలువాను కప్పి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఇంత గొప్ప ధ్యాన పిరమిడ్ కేంద్రాన్ని తన చేతుల మీదుగా ప్రారంభించినందుకు దాత శింగంశెట్టి గురునాథ్ కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలను ఎమ్మెల్యే తెలియజేశారు.ఇటువంటి పిరమిడ్ నిర్మాణాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలియజేశారు.అనంతరం పిరమిడ్ ధ్యాన మందిర ప్రారంభోత్సవానికి హాజరైన ప్రజల కొరకు అన్నదాన కార్యక్రమాన్ని వారు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సాంబశివరెడ్డి,ప్రమోద్ కుమార్ రెడ్డి,మండల

అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకటరాముడు చౌదరి,ట్రైబల్ వెల్ఫేర్ సలహాదారులు వెంకటపతి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, పగిడిరాయి ఈశ్వర్ రెడ్డి, ఉప్పర్లపల్లి సొసైటీ డైరెక్టర్లు రాంపురం భీమలింగప్ప, చిన్న పెద్దయ్య,ఉప్పర్లపల్లె నీలా ప్రసాద్, నీలా మనోహర్,ఈశ్వరయ్య విశ్వనాథ్, విద్యా కమిటీ చైర్మన్ కంబగిరి,పోస్ట్ వెంకటేష్,జగన్,జొన్నగిరి బాలన్న,మిద్దె వెంకటేశ్వర్లు,సర్పంచ్ ఓబులేసు,కోటేష్ గౌడ్,రాము నాయక్,మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్,ఉప్పర్లపల్లె వీఆర్వో రాజేశ్వరి,పంచాయతీ కార్యదర్శి శరన్, సచివాలయ సిబ్బంది,ఉప్పర్లపల్లె సొసైటీ కార్యాలయ సిబ్బంది,తదితర మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పత్తికొండ రూరల్ సీఐ పులిశేఖర్ గౌడ్, జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తమ పోలీస్ సిబ్బందితో కలిసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నాసరికం మాంసం అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి**



: నాసరికం మాంసం క్రిమినల్ కేసు నమోదు చేస్తామని నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్,హెచ్చరించారు. గురువారం బేతంచర్ల నగర పంచాయతీ కార్యాలయంలో చికెన్ మటన్ షాప్ యజమానులతో సమావేశ నిర్వహించారు.నా సరికా మాంసం అమ్మ వద్దని నాణ్యమైన మాంసాన్ని అమ్మాలని సూచించారు.ప్లాస్టిక్ కవర్లను వాడకుండా మాంసం అమ్మే ప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

# బేతంచర్ల లో25న మండల సర్వసభ సమావేశం

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**



బేతంచర్ల పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలోఈనెల 25న శనివారం మండల సర్వసభ సమావేశం నిర్వహించనున్నారు మండల అధ్యక్షుడు బుగ్గన నాగభూషణ్ రెడ్డి,అధ్యక్షతన సమావేశం జరుగుతుందని ఎంపీడీవో ఫజల్ రహిమాన్,తెలిపారు. సర్పంచులు ఎంపీటీసీలు ఆయా శాఖ అధికారులు అభివృద్ధి నివేదికలను తీసుకొని రావాలని సూచించారు.

# రాయల్ పీపుల్స్ ఫ్రంట్ నందికొట్కూరు అధ్యక్షులుగా అశ్వత్థామ...!

## స్పష్టం చేసిన ఆర్ పీ ఎఫ్ జాతీయ కమిటీ

## బలిజలు రాజకీయంగా ఎదగాలి

## బలిజల అభివృద్ధికి కృషి చేస్తా..

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి అక్టోబర్ 23 -:**



బలిజ కాపుల సంఘటిత చైతన్యం కోసం నిరంతరం కృషిచేసే రాయల్ పీపుల్ ఫ్రంట్ నందికొట్కూరు అధ్యక్షులుగా మిడుతూరు మండల పరిధిలోని చెరుకుచెర్ల గ్రామానికి చెందిన గాంగేయుల అశ్వద్ధామను నియమిస్తున్నట్లు రాయల్ పీపుల్ ఫ్రంట్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు రెడ్డి శేఖర్ రాయల్ తిరుమల శెట్టి ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని బలిజ కాపు తెలగ ఒంటరులకు అండగా ఉండేందుకు రాయల్ పీపుల్స్ ఫ్రంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు .అందులో భాగంగానే రాష్ట్రంలో ఉన్న ప్రతి నియోజకవర్గంలో జిల్లా ముఖ్య కేంద్రంలో నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు .ఈ సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో బలిజ కాపు తెలగ లకు అండగా ఉండేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టి చైతన్య కార్యక్రమాలు నిర్వహించిన అశ్వత్థామను నందికొట్కూరు నియోజకవర్గం అధ్యక్షులుగా నియమించినట్లు పేర్కొన్నారు. అశ్వద్ధామ తమ కులానికి చేసిన సేవలను గుర్తించి నందికొట్కూరు అధ్యక్షులుగా నియమించినట్లు ఆయన తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అశ్వత్థామ మాట్లాడుతూ తనను గుర్తించి నందికొట్కూరు ప్రాంత అధ్యక్షులుగా నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు కేటాయించిన బాధ్యత ను నూటికి నూరు శాతం అమలు చేసి రాయలవారి ఆశలను,హామీలను నెరవేరుస్తానని ఈ సందర్భంగా అశ్వత్థామ హామీ ఇచ్చారు.అనంతరం నూతనంగా ఎన్నికైన అశ్వద్ధామను ఉమ్మడి కర్నూలు జిల్లాలోని బలిజలు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# వివాహ వేడుకల్లో మండ్రా సురేంద్రనాథ్ రెడ్డి



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 23:**

నందికొట్కూరు పట్టణం కు చెందిన పంచరత్నం కుమారుని వివాహం కర్నూల్ లోని చర్చిలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందికొట్కూరు మండల టిడిపి కన్వీనర్, టిడిపి సీనియర్ నాయకులు మండ్రా సురేంద్రనాథరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రపదేశ్

అమరావతి:దేశ తూర్పు తీరంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రపదేశ్ ముందుందని పూర్వోదయ పథకం ద్వారా తీరప్రాంతంలో మరింత అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని నీతి ఆయోగ్ సిఇఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు.పూర్వోదయ పథకం మరియు విశాఖపట్నం గ్రోత్ హబ్ పై గురువారం ఎపి సచివాలయంలో నీతి ఆయోగ్ సిఇఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో సమావేశమై చర్చించారు.ఈసందర్భంగా నీతి ఆయోగ్ సిఇఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో పలు ఓడరేవులు ఉన్నప్పటికీ ప్రత్యేకంగా ఒక కంటైనర్ మెగాపోర్టు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆదిశగా తగిన ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి సూచించారు.అదే విధంగా రానున్న చీఫ్ సెక్రటరీల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తీసుకుంటున్న వినూత్న పథకాలపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చేందుకు వీలుగా తగిన నివేదికను సిద్ధం చేసుకోవాలని సిఎస్ విజయానంద్ కు ఆయన సూచించారు.అనంతరం విశాఖపట్నం,అమరావతి,తిరుపతి గ్రోత్ కారిడార్ల ఏర్పాటు తద్వారా జరిగే అభివృద్ధి ప్రయోజనాలపై ఆయన చర్చించారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ విశాఖపట్నం గ్రోత్ హబ్ పనులు వేగవంతం చేసేందుకు ప్రత్యేకంగా ఒక అధికారిని ఇన్చార్జిగా నియమించడం జరుగుతుందని చెప్పారు.

# రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రిని కలిసిన నందికొట్కూర్ ఎమ్మెల్యే.

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 23:**



రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త జయసూర్య బుధవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జూపాడు బంగ్లా మండల నాయకులతో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని రెవెన్యూ సంబంధమైన సమస్యలపై మంత్రిని కలిసి వివరించినట్లు ఆయన తెలిపారు.తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న కార్యకర్తలకు, నాయకులకు పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాల గురించి తెలియజేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే వెంటా పగిడ్యాల మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి,జూపాడుబంగ్లా మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి,80 బన్నూరు సొసైటీ చైర్మన్ పిక్కిలి శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, తత్తూరు మాజీ ఎంపీటీసీ రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక

# గోనెగండ్ల ముంపు బాధితులు రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



గోనెగండ్ల. మండల కేంద్రమైన గోనెగండ్ల పరిధిలోని గాజులదిన్నె ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ తో ముప్పునకు గురైన ఎన్ని కండ్ల .ఐరన్ బండ. గాజులదిన్నె గ్రామాలలో ముంపునకు గురై నష్టం వాటిల్లిందని రైతులకు ప్రభుత్వం వెంటనే చర్య తీసుకుని పరిహారం చెల్లించాలని గోనెగండ్ల మండలం తాసిల్దార్ రాజేశ్వరి గారికి వినతి పత్రం సమర్పించడం జరిగిందని. రైతు పాండురంగయ్య మాట్లాడుతూ ముంపున కు గురైన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం వెంటనే భూమిని భూసేకరాణ చేసి వెంటనే రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు

# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా "రచ్చబండ %-% కోటి సంతకాల సేకరణ" ఉద్యమం ప్రారంభం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు అక్టోబర్ 23 గురువారం నియోజకవర్గం లో నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక, బుట్టా శివ నీలకంఠ గార్ల ఆధ్వర్యంలో రచ్చబండ - కోటి సంతకాల కార్యక్రమం ప్రారంభం ఎమ్మిగనూరు, అక్టోబర్ 23: ఎమ్మిగనూరు పట్టణంలోని శిల్పా ఎస్టేట్ వద్ద వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సమీపంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక . పార్టీ సీనియర్ నాయకుడు శ్రీ బుట్టా శివ నీలకంఠ , ఆధ్వర్యంలో ప్రజా హక్కులను కాపాడే ఉద్యమంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "రచ్చబండ %-% కోటి సంతకాల సేకరణ" కార్యక్రమం భాగంగా, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఈ రోజు ప్రారంభించడం జరిగింది.రాష్ట్రంలోని వైద్య విద్యా రంగం ప్రైవేట్ బంధువుల హస్తగతం కానీయాలన్న ఉద్దేశ్యంతో ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పి.పి.పి. (%ూబఎశ్రీఅఎ ్రాతీఱఙష్వ ్రూతీఅవతీంష్ట్రఱజూ%) విధానంలో ప్రైవేట్ సంస్థలకు అప్పగించి, లాభదాయక రంగంగా మార్చేయత్నం చేస్తోంది.ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019%-%2024 మధ్యకాలంలో రూ. 8,000 కోట్లతో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టి, వైద్య విద్య, వైద్యం గ్రామీణ ప్రాంతాలకు చేరేలా ప్రణాళికలు అమలు చేశారు.

ఆయన హయాంలో ఏడు కళాశాలలు పూర్తి కాగా, మరిన్ని ఐదు కళాశాలలు పూర్తయి ప్రారంభ దశకు సిద్ధంగా ఉన్నప్పుడు, ఎన్నికల నియమావళి కారణంగా ప్రారంభం కాలేకపోయాయి. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ ఆస్తులను ప్రైవేటు చేతుల్లోకి బదిలీ చేయడానికి ప్రణాళికలు రూపొందించడం ప్రజల వైద్య హక్కులపై దాడిగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిగణిస్తోంది. "ప్రతి నాయకుడి విజన్ అంటే ప్రజలకు మేలు చేయడం అని వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి విజన్ ప్రజల ఆరోగ్య హక్కు, వైద్య విద్య అందరికీ చేరడం కానీ నేడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా ఆస్తులను బినామీల చేతుల్లోకి ఇవ్వడం విజన్ కాదు అది దోపిడీ,ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పి.పి.పి. మోడల్ పేరుతో ప్రైవేట్ చేసేయడం అంటే పేదల వైద్య విద్యను, వైద్య సేవలను దూరం చేయడం, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ కుట్రలకు అడ్డుకట్ట వేస్తుంది, రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాలను సేకరించి, గవర్నర్‌కు సమర్పించి ప్రజా హక్కుల కోసం పోరాడతాం."“ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేద వర్గాలకు వైద్య విద్య చేరే మార్గం వైయస్ జగన్ తెరిచారు, ఆ తలుపును మూసేయడం చంద్రబాబు ప్రభుత్వానికి తగదు, పీపీపీ పద్ధతిలో ప్రైవేట్ కంపెనీలకు బాధ్యతలు ఇవ్వడం అంటే ప్రభుత్వం వైద్యం మీద తన బాధ్యతను వదిలించుకోవడమే, ప్రజల ఆరోగ్యం లాభార్జనకు కాదు, సేవకు







సంబంధించినది."“ఎమ్మిగనూరు నియోజకవర్గం మొత్తంలో 60,000 సంతకాలు సేకరించాలనే లక్ష్యాన్ని ప్రతి గ్రామం, ప్రతి మండలం, ప్రతి వార్డులో పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలి, ప్రభుత్వ మెడికల్ కళాశాలల వల్ల యువతకు లభించే అవకాశాలు, వైద్య సదుపాయాలు, ఉపాధి అవకాశాలు గురించి అవగాహన కల్పించాలి."“ప్రస్తుత కూటమి ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను కార్పొరేట్ లాభాల దిశగా నడిపిస్తే, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల వైపు నిలబడి ప్రజా హక్కులను కాపాడుతుంది, "సేకరించిన సంతకాలను జిల్లా కేంద్రానికి, అక్కడి నుండి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయానికి పంపి, చివరగా వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గవర్నర్‌కు సమర్పించనున్నట్లు వెల్లడించారు

"ప్రభుత్వ కళాశాలలను రక్షిద్దాం ప్రజా వైద్య హక్కులను కాపాడుదాం" అనే నినాదాలతో గట్టిగా నినదించారు. "రచ్చబండ కోటి సంతకాల సేకరణ" కేవలం సంతకాల కార్యక్రమం మాత్రమే కాదు ఇది ప్రజా చైతన్య జాగృతి యాత్ర. ఈ ఉద్యమం ద్వారా ప్రభుత్వం పేదల హక్కులను హరిస్తే, ప్రజలే తిరిగి తమ స్వరాన్ని వినిపిస్తారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశ్వసిస్తోంది. విద్య, వైద్యం లాభం కోసం కాదు సేవ కోసం అనే తత్వంతో ఈ ప్రజా పోరాటం కొనసాగుతుంది, ప్రతి మండల ప్రధాన కేంద్రంలో రచ్చబండ సంతకాల కౌంటర్లు, ప్రచార వాహనాలు, బ్యానర్లు, జనజాగృతి బృందాలు ఏర్పాటు చేయాలని బుట్టా రేణుక సూచించారు. ప్రజలందరూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకులు కె. ఆర్ మురహరి రెడ్డి గారి,ఎమ్మిగనూరు మండల కన్వీనర్ బి. ఆర్ బసిరెడ్డి గోనెగండ్ల మండల కన్వీనర్ కె. వి కృష్ణ రెడ్డి ,మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్ , ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప , రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి , రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి రాజారత్నం , రాష్ట్ర సాంస్కృతిక విభాగ కార్యదర్శి కాశి రెడ్డి జిల్లా కార్యదర్శి టి. కె బందేనవాజ్, జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్ , జిల్లా మైనార్టీ విభాగ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్ , జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె శివ ప్రసాద్ , జిల్లా మేధావుల ఫోరం ప్రధాన కార్యదర్శి బాబా ఖాన్ , జిల్లా మేధావుల పురం కార్యవర్గ సభ్యులు అగ్రహారం నాగిరెడ్డి జిల్లా అంగన్వాడి విభాగ కార్యదర్శి సావిత్రమ్మ , జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు జి చిన్న జిల్లా విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి సోమేష్ నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి , నియోజకవర్గ ఐటీ విభాగ అధ్యక్షులు మాచాని సోమేష్ , క్రిస్టియన్ మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ప్రభాకర్ , ఎమ్మిగనూరు నియోజకవర్గ చేనేత విభాగ అధ్యక్షులు 26వ వార్డు కౌన్సిలర్ మీసాల బండ శివ నీలకంఠ ,22వ వార్డు డిష్ కేశవ రెడ్డి , 2వ వార్డు కౌన్సిలర్ అంపమ్మ ,10వ వార్డు కౌన్సిలర్ సుధాకర్ , పట్టణ ఉపాధ్యక్షులు బి బజారి రెడ్డి, కోటకొండ నరసింహులు , పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి, పట్టణ కార్యవర్గ సభ్యులు గురవ మాభాష, జేరు బండి రఘువీరా పట్టణ మైనారిటీ అధ్యక్షులు రసూల్ పట్టణ రైతు విభాగ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, పట్టణ మహిళా విభాగ అధ్యక్షురాలు లతా రెడ్డి , పట్టణ డాక్టర్స్ విభాగ అధ్యక్షులు యూసుఫ్, పట్టణ విద్యార్థి విభాగ అధ్యక్షులు హుస్సేన్ , 6వ వార్డు ఇంచార్జ్ చేనేత మల్లి , 7వ వార్డు ఇంచార్జ్ నరసన్న, 17వ వార్డు ఇంచార్జ్ మణి , 18 వ వార్డు ఇంచార్జ్ సోమేశ్ 21 వ వార్డు ఇంచార్జ్ సయ్యద్ 25 వ వార్డు ఇన్చార్జ్ గంగులపాడు శ్రీనివాస్ రెడ్డి , 29వ వార్డు ఇంచార్జ్ పామ్ అయ్యగారు, 31 వ వార్డు ఇంచార్జ్ పాల శ్రీనివాసరెడ్డి , 33వ వార్డు ఇంచార్జ్ వడ్డే వీరేశ్, ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బి. బసిరెడ్డి , మాజీ కౌన్సిలర్ మధు బాబు నాయకులు కిరణ్ , అనీఫ్ , ఇబ్రహీం , వేణు నరసింహులు , నియోజవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు నాయక్ ఎండి షరీఫ్ , జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి కదిరికోట రాజ్ కుమార్ , సోషల్ మీడియా సభ్యులు జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

%-% వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఎమ్మిగనూరు నియోజకవర్గం
తేదీ: అక్టోబర్ 23, 2025

## సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన గుజ్జల ఈశ్వరయ్య గారికి శుభాకాంక్షలు తెలిపిన .శ్రీ మంద కృష్ణ మాదిగ.....

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు**






భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ నూతన రాష్ట్ర కార్యదర్శిగా పదవి బాధ్యతలు చేపట్టిన గుజ్జల ఈశ్వరయ్య గారికి ఎమ్మార్పీఎస్ అధినేత శ్రీ మందకృష్ణ మాదిగ శు భాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఆఫీసులో ఈశ్వరయ్య గారికి శాలువా కప్పి సత్కరించడం జరిగింది. ఈశ్వరయ్య ఎస్సీ వర్గీకరణ ను బలపరిచిన వ్యక్తి అంతేకాకుండా వారి సతీమణి అజిత మహా టీవీ ఎడిటర్ గా ఉంటూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి అనేక విధాలుగా సహాయ సహకారాలు అందించారు.సామాజిక స్పృహ కలిగిన ఈశ్వరయ్య గారికి ఈ పదవి రావడం అభినందనీయం.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రధాన నాయకత్వం పాల్గొన్నది.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి –( %వీ=ూా)

## వర్షం వస్తే చాలు .బురద రోడ్డు లో ఇబ్బందులు పడుతున్న మోడల్ స్కూల్ విద్యార్థులు

**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి)**





అక్టోబర్ 23వ తేదీన.నంద్యాల జిల్లా మండల కేంద్రమైన పాములపాడు మోడల్ స్కూల్ విద్యార్థులు వర్షం వస్తే చాలు బుర్దలో జారుతూ కిందపడుతూ ఇబ్బందులకు . గురవుతున్నారు కనుక నంద్యాల జిల్లా డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎంపీ బైరెడ్డి శభరమ్మ ఎమ్మెల్యే పాములపాడు మండల అధికారులు స్పందించి తక్షణమే సిసి రోడ్లు వేయించ గలరని విద్యార్థులు తెలియజేయడం జరిగింది అలాగే పాములపాడు ఎస్సీ కాలనీ నుంచి మోడల్ స్కూలుకు 100 మీటర్ల దూరంలో వాటర్ పైపు లైను ఉన్నది అక్కడి నుంచి మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టలు.కు పైపులు వేయించి హాస్టల్ విద్యార్థినిలకు నీళ్లు ఇవ్వగలరని కొంతమంది విద్యార్థులు తెలియజేశారు కనుక తక్షణమే అధికారులు స్పందించి స్కూలుకు సిసి రోడ్లు వాటర్ పైపులతో వాటర్ లైన్ ఇవ్వగలరని కోరడమైనది

## రెగ్యులర్ కోసం వేతనాలు పెంపు కోసం కార్మిక వర్గం ఉద్యమించాలి సిఐటియు పిలుపు సిఐటియు కార్యాలయము నందు సిఐటియు కార్యకర్తల విస్తృత సమావేశం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు అక్టోబర్ 23 గురువారం మండల అధ్యక్షుడు పి గోవిందు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు పి గోవిందు బి రాముడు మాట్లాడుతూ భారత దేశంలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ గౌరవేతనం పార్ట్ టైం కార్మికులు 15 కోట్ల నుండి 20 కోట్ల వరకు కార్మిక వర్గం ఎటువంటి కనీస వేతనాలు లేక గ్రాజువిటీ లేక రెగ్యులర్ లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు భారత కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వికసిద్భారత పేరుతో 20 47 పేరుతో సుపరిపాలన పేరుతో వీరిని శ్రమ దోపిడీ చేస్తున్నారని విమర్శించారు స్వాతంత్రం కంటే ముందు సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడం సిగ్గుచేటని అన్నారు దేశవ్యాప్తంగా అనేక సమ్మెలు ద్వారా ఉద్యమాలు ద్వారా కార్మికులకు అండగా నిలబడి ఫలితాలు సాధించిందని తెలిపారు భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా చైత్ర స్థాయి నుండి మండల స్థాయి నుండి అఖిల భారత స్థాయి వరకు కార్మికుల ఆధ్వర్యంలో జిల్లా మహాసభ నందు రాష్ట్ర మహాసభల నందు అఖిలభారత మహాసభల నందు కార్మికుల సమస్యల సాధనకై భవిష్యత్ కార్యాచరణ ద్వారా కార్మిక హక్కులు రెగ్యులర్ కోసం వేతనాల పెంపు కోసం సమాన పనికి సమాన వేతనం కొరకు తదితర అంశాలపై చర్చించి ఉద్యమాలకు సన్నద్ధం కావాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిఐటియు నాయకులు ప్రవీణ్ జె నాగరాజు కే ఇస్మాయిల్ సి నారాయణ గౌసియా బి లతా రాణి బి శివలక్ష్మి శిరోమణి గోరు భాష కేశన్న పి రాజు కేఎం భాష ఎం జావిద్ షఫీ ఎస్ఎం మహమ్మద్ హుస్సేన్ వి సుధాకర్ అశోక్ నిర్మలమ్మ తదితరులు పాల్గొన్నారు

## విధులు నిర్వర్తిస్తూ మరణించిన, రిటైర్డ్ అయినటువంటి కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగా కోసం కల్పించాలి,

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు అక్టోబర్ 23 గురువారం
లి12,వ పిఆర్సి ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి మద్యంతర భృతి 30 శాతం ఇవ్వాలని మున్సిపల్ కార్యాలయం ధర్నా: ఏఐటీయూసీపురుపాలక సంఘంలో విధులు నిర్వర్తిస్తూ మరణించిన మరియు రిటైర్డ్ అయినటువంటి కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను వీధిలోకి చేర్చుకోవాలని కోరుతూ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయం ముందు గురువారం రోజున ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. లిఈ ధర్నా కార్యక్రమానికి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకుడు శివ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏపీ మున్సిపల్ వర్కర్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బి ఎల్లప్ప, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నరసింహారెడ్డి, విజయేంద్ర పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికి మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం పూర్తి వైఫల్యం చెందిందని వారు తెలిపారు నిరంతరం ప్రజల ఆరోగ్యం కోసం పరితపించే మున్సిపల్ కార్మికుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చల్లగా మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఉచిత పథకాలు అందించడంలో ముందున్న రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలపై శ్రద్ధ చూపడం లేదని కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి మరణించిన కార్మికులకు ఎక్స్గ్రేసి డబ్బులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, 12వ పిఆర్సి నీ ప్రకటించి మద్యంతర భృతి 30% ప్రభుత్వం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. పట్టణ విస్తీర్ణాన్ని బట్టి కార్మికుల నిష్పత్తినీ పెంచాలని పర్మినెంట్ కార్మికులకు పెండింగ్ బకాయిలు సత్వరమే విడుదల చేయాలనీ లేనిపక్షంలో దశలవారీగా పోరాటాలకు సిద్ధమవుతామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ గారికి సమస్యలతో కూడుకున్న వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఏఐటీయూసీ నాయకులు ఖాజా,నరసింహులు, భీముడు,వీరేష్,నరేస్, యోహాను, నాగప్ప,విక్రమ్ చిన్నరంగడు ,హరిప్రసాద్, ఖలీల్, మార్టిన్, ఆశాజ్యోతి,సుమాంజరాజా ఆనంద్,తదితరులు పాల్గొన్నారురెగ్యులర్ కోసం వేతనాలు పెంపు కోసం కార్మిక వర్గం ఉద్యమించాలి సిఐటియు పిలుపు

# కష్టపడే రైతుల కోసం ఐక్యం కావాలి

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 23:**



రెయిన్బోలు కష్టపడి రైతుల కోసం రైతాంగ సమస్యలు పరిష్కార కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా ఐక్యం కావాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఏ రాజశేఖర్ పిలుపునిచ్చారు .గురువారం నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కె తారేష్ అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఏ రాజశేఖర్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ రేఅనక పగలనకా కష్టపడి పనిచేసి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించకుండా పెట్టుబడుదారులు వ్యాపారస్తుల ప్రయోజనాల కోసం పాలకులు పనిచేస్తున్నారని వారు ఆరోపించారు, రైతులు పండించిన అన్ని రకాల పంటలకు చట్టబద్ధత కల్పించాలని వారి డిమాండ్ చేశారు, ఎన్నికల సందర్భంగా రైతుల ఓట్ల కోసం మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రాజకీయ పార్టీలు రైతులను మోసం చేయడం జరుగుతుందని వారు ఆరోపించారు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు, కృష్ణ, తుంగభద్ర నదులు పక్కనే ఉన్న ఈ ప్రాంతానికి నీరు ఇవ్వకుండా దూర ప్రాంతాలకు నీటిని తీసుకెళు తున్నారని వారు ఆరోపించారు ఈ నియోజకవర్గంలో ఎన్నికవుతున్నా రాజకీయ నాయకులకు కనపడడం లేదా అని వారు ప్రశ్నించారు, ఉల్లి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రకటించిన హెక్టార్ కు 50 వేల రూపాయలు నంద్యాల జిల్లా రైతాంగానికి వర్తింపజేయాలని వారి డిమాండ్ చేశారు ,రైతన్న సమస్యల పరిష్కారం కోసం రైతులు కుల, మతాలకు అతీతంగా ,రాజకీయ పార్టీలకు అతీతంగా ఐక్యంగా ఉద్యమించాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బేస్తరాజు, అయ్యన్న, గనేట్ రాజ్, మాజీ సర్పంచ్ శివన్న, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొంగర వెంకటేశ్వర్లు, లక్ష్మన్న, సిఐటియు నాయకులు కే మదిలేటి, సి. నాగన్న, కె ఆంజనేయులు, ఎస్ ఉస్మాన్ భాష, గ్రామ నాయకులు కృష్ణ, రంగస్వామి 150 రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాలలో రాణించాలి. సీడీపీవో

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి అక్టోబర్ 23 -:**



బాలికలు వైద్య విద్య రంగాల్లో రాణించాలని నందికొట్కూరు సిడిపివో మంగవల్లి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక బాలికల జిల్లా పరిషత్ పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బాలికలకు వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన బాలికలకు సిడిపివో చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా బాలికలు లింగ అసమానతలు( విద్యా, పోషణ చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస మరియు బలవంతపు బాల్య వివాహాలు) తదితర వివక్షత పై అవగాహన కల్పించడం బాలికల దినోత్సవం ముఖ్య ఉద్దేశం అన్నారు. బాలురు బాలికలను తల్లిదండ్రులు సమానంగా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు బొగ్గుల ఆశీర్వాదమ్మ, వెంకటేశ్వరమ్మ, పావని , పాఠశాల ఉపాధ్యాయులు , అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**- బాలురు బాలిక లను సమానంగా పెంచాలి**

**- బాలికలకు బహుమతులు పంపిణీ**

**- హాజరైన సిడిపివో మంగవల్లి**

## హౌసింగ్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించండి



**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ అక్టోబర్ 23**

బురాన్ దొడ్డిలోని హౌసింగ్ కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని బురాన్ దొడ్డి గ్రామస్తులు గురువారం ఎంపీడీఓ రాణెమ్మ, హౌసింగ్ ఏఈ సుమంత్ ను కోరారు. హౌసింగ్ కాలనీలో త్రాగునీరు, సిసి రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఎంపీడీఓను కోరారు. రాత్రి సమయాలలో హౌసింగ్ కాలనీలో అనుమానితులు వచ్చి నిర్మాణ దశలో ఉన్న ఇళ్లలో మద్యం సేవించి వెళుతున్నారని గ్రామస్తులు ఎంపీడీవోకు విన్నవించుకున్నారు. అనంతరం ఎంపీడీఓ విద్యుత్ అధికారులతో చరవాణిలో మాట్లాడి బురాన్ దొడ్డి హౌసింగ్ కాలనీలో వీధి దీపాలు వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఉత్తేజిత దినపత్రిక


# ఇన్వెస్టర్లకు గుడ్‌న్యూస్..




మీరు మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తున్నారా? అయితే, మీకో గుడ్‌న్యూస్. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవలే కీలక నిర్ణయం తీసుకుంది. మ్యూచువల్ ఫండ్స్ రికరింగ్ పేమెంట్స్ కోసం ఆటో డెబిట్ లిమిట్‌ను రూ.1 లక్షకు పెంచింది. దీంతో ఎలాంటి ఓటీపీ అథెంటికేషన్ లేకుండానే బ్యాంక్ అకౌంట్ నుంచి పేమెంట్స్ చేయొచ్చు. ఆ వివరాలు తెలుసుకుందాం.

మ్యూచువల్ ఫండ్స్ ఇన్వెస్టర్లు ఇకపై ఇ-మ్యాండెట్స్ ద్వారా అధిక మొత్తంలో ఇన్వెస్ట్ చేయొచ్చు. అడిషనల్ ఫ్యాక్టర్ ఆఫ్ అథెంటికేషన్ అవసరం లేకుండానే ఇప్పుడు మ్యూచువల్ ఫండ్స్‌లో ఎక్కువ మొత్తం ఇన్వెస్ట్ చేసేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అవకాశం కల్పిస్తోంది. ఇది ఫండ్స్ ఇన్వెస్టర్లకు మంచి అవకాశంగా చెప్పుకోవచ్చు. ఈ మేరకు ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశంలో తీసుకున్న వివిధ నిర్ణయాలను గత శుక్రవారం ప్రకటించారు గవర్నర్ శక్తికాంత దాస్. ఈ సందర్భంగా మ్యూచువల్ ఫండ్స్ సబ్‌స్క్రిప్షన్, ఇన్సూరెన్స్ ప్రీమియం పేమెంట్, క్రెడిట్ కార్డు బిల్స్ పేమెంట్స్ వంటి కేటగిరీలకు చేసే ఆటో డెబిట్ రికరింగ్ పేమెంట్లలో ఏఎఫ్ఏ అవసరం లేకుండానే చేసే పేమెంట్ల పరిమితిని రూ.1 లక్షకు పెంచుతున్నట్లు తెలిపారు. గత శుక్రవారం మానిటరీ పాలసీ కమిటీలోని నిర్ణయాలను వెల్లడించారు గవర్నర్ శక్తికాంత దాస్. కీలక పాలసీ రేటు రెపో రేటును యథాతథంగా 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇది వరుసగా ఐదోసారి వడ్డీ రేట్లను మార్చకుండా కొనసాగించడం. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు పెంచలేదు. ఈ సందర్భంగానే రికరింగ్ ట్రాన్సాక్షన్ల ఇ-మ్యాండెట్ అంశంపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కస్టమర్ల సౌలభ్యం కోసం డిజిటల్ ట్రాన్సాక్షన్ల సెక్యూరిటీ, భద్రతను ఆలోచించి రికరింగ్ ట్రాన్సాక్షన్లకు ఇ-మ్యాండెట్ ప్రాసెస్‌ను ఆగస్టు 2019లో తీసుకొచ్చింది ఆర్‌బీఐ. ప్రస్తుతం అడిషనల్ ఫ్యాక్టర్ అథెంటికేషన్ ఏఎఫ్ఏ లేకుండా రూ.15 వేల వరకు చేయొచ్చు. దానిని దాటితే ఓటీపీ అథెంటికేషన్ అవసరమయ్యేది. అందుకు ముందు జూన్ 2022లో దీనిని అప్డేట్ చేసింది ఆర్‌బీఐ. ప్రస్తుతం నెలకు ఇ-మ్యాండేట్స్ అనేవి 8.5 కోట్లుగా నమోదవుతున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. వాటి విలువ సుమారు రూ.2,800 కోట్లుగా ఉన్నట్లు తెలిపింది. ప్రస్తుతం వ్యవస్థ అనేది స్థిరంగా ఉందని, మ్యూచువల్ ఫండ్స్ సబ్‌స్క్రిప్షన్స్, ఇన్సూరెన్స్ ప్రీమియం, క్రెడిట్ కార్డు బిల్ పేమెంట్స్ లకు సంబంధించిన ట్రాన్సాక్షన్ల సైతం అనేది రూ. 15 వేలకుపైగా జరుగుతున్నట్లు ఆర్‌బీఐ గుర్తించింది. దీంతో ఈ లిమిట్‌ను పెంచాల్సిన అవసరం ఉందని గుర్తించి రూ.1 లక్షకు పెంచినట్లు గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు.

# టాటా కంపెనీ మరో ఝలక్..




టాటా మోటార్స్ మరో కీలక ప్రకటన చేసింది. ఇప్పటికే కార్ల ధరలు పెంచుతున్నామని ప్రకటించిన టాటా కంపెనీ లారీలు, ట్రక్కుల వంటి కమర్షియల్ వాహనాల ధరలనూ పెంచనున్నట్లు తెలిపింది. వాణిజ్య వాహనాల ధరలు భారీగా పెరగనున్నాయి. జనవరి నుంచే కొత్త రేట్లు అమలులోకి వస్తాయి. కొత్త ఏడాది ప్రారంభం నుంచి తమ కార్ల ధరలు పెంచుతున్నట్లు దాదాపు అన్ని కంపెనీలు ప్రకటించాయి. అందులో టాటా గ్రూప్ సంస్థ టాటా మోటార్స్ సైతం ఉంది. జనవరి నుంచి కార్ల ధరలను పెంచుతామని ప్రకటించింది. తాజాగా మరో కీలక ప్రకటన చేసింది. కార్ల ధరల పెంపుతో పాటు తమ సంస్థ నుంచి వస్తోన్న కమర్షియల్ వాహనాల ధరలను సైతం పెంచుతామని వెల్లడించింది. అంటే లారీలు, ట్రక్కుల వంటి వాణిజ్య వాహనాలూ మరింత ప్రియం కానున్నాయి. కార్లతో పాటే వాణిజ్య వాహనాల ధరల పెంపు సైతం వచ్చే ఏడాది జనవరి 1, 2024 నుంచి అమలులోకి వస్తాయని టాటా మోటార్స్ పేర్కొంది. మోడల్‌ను బట్టి పెంపు 3 శాతం వరకు ఉంటుందని తెలిపింది. అంటే ఒక్కసారిగా భారీగా ధరలు పెరగనున్నాయని చెప్పుకోవచ్చు. ఈ మేరకు డిసెంబర్ 10, 2023 రోజున వెల్లడించింది టాటా మోటార్స్. అలాగే ధరల పెరుగుదల గత తయారీ ఖర్చుల పెరుగుదలతో ఏర్పడిన నష్టాన్ని భర్తీ చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది కంపెనీ. ఈ ధరల పెంపు అనేది వాణిజ్య వాహనాల్లోని అన్ని మోడళ్లకు వర్తిస్తుందని వెల్లడించింది.

టాటా మోటార్స్ వివిధ మోడళ్ల ప్రయాణికుల వాహనాలను విక్రయిస్తోంది. అందులో హ్యాచ్‌బ్యాక్ టియాగో నుంచి ప్రీమియం ఎస్‌యూవీల వరకు ఉన్నాయి. వాటి ధర రూ. 5. 6 లక్షల నుంచి రూ. 25. 94 లక్షల వరకు ఉంది. అయితే, వచ్చే జనవరి నుంచి ఈ ధరలు మరింత పెరగనున్నాయి. ఇప్పటికే మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, హోండా, ఆడీ, హ్యూందాయ్ ఇండియా కంపెనీలు కార్ల ధరల పెంపు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో టాటా మోటార్స్ షేర్లు బీఎస్‌ఈలో డిసెంబర్ 8వ తేదీన 1 శాతం మేర పడిపోయి రూ.714. 65 వద్ద స్థిరపడ్డాయి.

# 20 రూపాయలతో రూ.2 లక్షల ప్రమాద బీమా..

మీ బ్యాంక్ ఖాతాలో ఒక 20 రూపాయలు ఉంటే చాలు రూ. 2 లక్షల ప్రమాద బీమా పొందవచ్చు. ఏదైనా అనుకోని ప్రమాదాలు సంభవించి మరణించినా లేదా వైకల్యం సంభవించినా ఆపద వేళల అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన పథకం తీసుకొచ్చింది. ఈ పథకంలో చేరడం ఎలా? బీమా ఎలా పొందాలి అనేది తెలుసుకుందాం.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన ద్వారా సామాన్యులకు ప్రమాద బీమా సౌకర్యం అందుతోంది. పాలసీ తీసుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తు మరణించినా లేకా వైకల్యం పొందినా ఈ స్కీమ్ అండగా ఉంటుంది. దీని కాలపరిమితి ఒక ఏడాది ఉంటుంది. ప్రతి ఏటా పొడిగించుకుంటూ వెళ్లాల్సి ఉంటుంది. 18 నుంచి 70 సంవత్సరాల మధ్య వయసున్న వ్యక్తి ఈ స్కీమ్‌లో చేరొచ్చు. ఇందుకోసం ఏదైనా బ్యాంకులో సేవింగ్స్ ఖాతా తప్పనిసరిగా ఉండాలి. ఒకవేళ మీరు ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలను కలిగి ఉంటే, అప్పుడు మీరు ఏదైనా ఒక బ్యాంకు ఖాతా ద్వారా మాత్రమే ఈ పథకంలో చేరాల్సి ఉంటుంది. ఉమ్మడి ఖాతా విషయంలో పేర్లు ఉన్నవారందరూ ఈ పథకంలో చేరవచ్చు. ఎన్నారైలు కూడా ఈ పథకంలో చేరడానికి అర్హులు. కానీ క్లెయిమ్ చేయాల్సి వచ్చిన సమయంలో లబ్ధిదారుడికి/నామినీకి భారత కరెన్సీలో చెల్లింపు చేస్తారు.

ప్రీమియం ఎంత, ఎలా చెల్లించాలి?

ఈ పథకం ప్రీమియంను కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ఏడాదికి రూ. 12 నుంచి రూ.20కి పెంచింది. ఈ పేమెంట్లకు ఆటో డెబిట్ ఆప్షన్ అందుబాటులో ఉంది. ప్రతి సంవత్సరం జూన్ 1లోగా మీ బ్యాంకు ఖాతా నుంచి ఆటో డెబిట్ పద్ధతిలో కట్ అవుతూ ఉంటుంది. ఒకవేళ జూన్ 1 తర్వాత ఆటో డెబిట్ పద్ధతి ద్వారా మీ ఖాతా నుంచి డబ్బు కట్ అయినట్లయితే ఆ తేదీ నుంచి బీమా పథకం అమలు అవుతుంది. ప్రతి ఏడాది జూన్ 1లోగా పాలసీని పునరుద్ధరించుకోవలసి ఉంటుంది. ఎవరైనా చందాదారుడు ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాల ద్వారా ఈ పథకంలో చేరినట్లైతే, క్లెయిమ్ సమయంలో కేవలం ఒక బ్యాంకు ఖాతాకు మాత్రమే చెల్లిస్తారు.

ప్రధాన్ మంత్రి సురక్షా బీమా యోజన పథకం కింద చందాదారుడు ప్రమాదానికి గురై మరణించినా లేదా శాశ్వతంగా వైకల్యానికి గురైనా రూ.2 లక్షలు, పాక్షిక వైకల్యానికి గురైతే రూ.1 లక్ష పరిహారం చెల్లిస్తారు. ప్రమాదంలో రెండు కళ్లు పూర్తిగా కోల్పోయినా, రెండు చేతులు/కాళ్ళు కోల్పోయినా దానిని శాశ్వత వైకల్యంగా గుర్తిస్తారు. అదే ఒక కాలు లేదా ఒక చెయ్యి కోల్పోయి, కంటి చూపు కోల్పోయినా దానిని పాక్షిక వైకల్యంగా గుర్తిస్తారు.సహజ విపత్తుల కారణంగా జరిగిన ప్రమాదాలు, మరణం లేదా వైకల్యం మాత్రమే ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన పథకం కింద కవర్ అవుతుంది. ఆత్మహత్య చేసుకున్న సందర్భాల్లో ఈ పథకం వర్తించదు.

# లా చదివి తన కేసును తనే వాదించుకున్న వ్యక్తి..

ఆ వ్యక్తి తనకు సంబంధం లేని ఒక హత్య కేసులో నిందితుడిగా చిత్రీకరింపబడ్డాడు. దీంతో చేయని తప్పుకు జైలు శిక్ష కూడా అనుభవించాడు. అయినా కుంగిపోకుండా ధైర్యంగా పోరాటం కొనసాగించాడు. న్యాయవాద విద్యను పూర్తి చేసి.. ఏకంగా లాయర్‌గా మారాడు. చివరికి తన కేసును తానే వాదించుకుని నిర్దోషిగా విడుదలయ్యాడు. అందుకోసం 12 ఏళ్లుగా న్యాయ పోరాటం చేశాడు.

లా చదివి తన కేసును తనే వాదించుకున్న వ్యక్తి మన దేశంలో న్యాయవ్యవస్థపై చాలా నమ్మకం ఉంటుంది. అక్రమ కేసుల్లో ఇరుక్కున్న వారికి న్యాయవ్యవస్థనే నిర్దోషులుగా చేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. న్యాయం ఆలస్యమైనా చివరికి గెలుస్తుందని నిరూపించిన సంఘటనలు కోకొల్లలు. అదే విధంగా ఉత్తర్‌ప్రదేశ్‌లో 12 ఏళ్ల క్రితం జరిగిన జంట హత్యల కేసులో ఇరుక్కున్న ఓ వ్యక్తి.. లా చదివి ఆ కేసును వాదించి విజయం సాధించాడు. చివరికి ఆ అక్రమ కేసులో నిర్దోషిగా విడుదలయ్యాడు. దీంతో 12 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది.

2011 లో ఉత్తర్‌ప్రదేశ్ మీరట్‌లో ఇద్దరు కానిస్టేబుల్‌లు దారుణ హత్యకు గురయ్యారు. ఈ కేసులో అమిత్ చౌదరీ అనే 18 ఏళ్ల వ్యక్తిని నిందితుల్లో ఒకరిగా పోలీసులు గుర్తించారు. పోలీస్ సిబ్బంది హత్యకు గురి కావడంతో ఆ ఘటన యూపీ వ్యాప్తంగా పెను దుమారాన్ని రేపడంతో అప్పటి సీఎం మాయావతి తీవ్రంగా స్పందించారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఆమె ఆదేశించారు. ఈ కేసులో మొత్తం 17 మందిని నిందితులుగా పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. అందులో 18 ఏళ్ల అమిత్ చౌదరీ కూడా ఉన్నాడు. వారిపై ఐపీసీతోపాటు నేషనల్ సెక్యూరిటీ యాక్ట్ కింద కఠినమైన అభియోగాలు మోపారు.

అయితే ఈ ఇద్దరు కానిస్టేబుల్‌ల హత్య వెనుక కైల్ అనే క్రిమినల్ ముఠా హస్తం ఉందని పోలీసులు గుర్తించారు. ఆ ముఠాలోనే అమిత్ చౌదరి భాగమని గుర్తించిన పోలీసులు అతడిని జైలుకు తరలించారు. 2 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించిన అమిత్ చౌదరీ.. ఈ కేసులో తాను నిర్దోషిని అని మొర పెట్టుకున్నాడు. ఈ క్రమంలోనే లా విద్యను చదవాలని నిర్ణయించుకున్నాడు. బాగ్‌పత్‌లోని కిర్తల్ గ్రామానికి చెందిన ఒక రైతు కుమారుడైన అమిత్ చౌదరీ.. జైలు జీవితాన్ని అనుభవించినా.. తన పట్టుదలను మార్చుకోలేదు. ముజఫర్‌నగర్ జైలులో శిక్ష అనుభవిస్తున్న భయంకరమైన గ్యాంగ్‌స్టర్‌లు అనిల్ దుజానా, విక్కీ త్యాగి తనను వారి గ్యాంగ్‌లలో చేర్చుకోవడానికి ప్రయత్నించారని అమిత్ చౌదరీ పేర్కొన్నాడు. అయితే ఆ జైలులో ఉన్న జైలర్.. తనను గ్యాంగ్‌స్టర్‌లు లేని బ్యారక్‌లో ఉంచినట్లు తెలిపాడు. ఇక 2 ఏళ్ల జైలు శిక్ష తర్వాత 2013 లో బెయిల్‌పై విడుదలైన అమిత్ చౌదరి.. ఈ కేసులో తాను నిర్దోషిని అని నిరూపించుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలోనే బీఏ ఎల్‌ఎల్‌బీ, ఎల్‌ఎల్‌ఎమ్ సహా పలు లా కోర్సులను చేశాడు. చివరికి బార్ కౌన్సిల్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి న్యాయవాద పట్టాను అందుకున్నాడు. ఈ క్రమంలోనే తన కేసును తానే వాదించుకున్నాడు. అయితే ఆ ఇద్దరు కానిస్టేబుల్‌లను చంపిన కేసు ఎలాంటి సాక్షులు, వాంగ్మూలాలు లేకుండా నత్త నడకన సాగింది. ఈ క్రమంలోనే న్యాయవాదిగా బార్ కౌన్సిల్‌లో చేరడానికి అన్ని అకడమిక్ అర్హతలు పూర్తి చేసుకున్నట్లు తెలి పారు. ఈ క్రమంలోనే ఆ కేసు కోర్టు విచారణ జరపగా.. అమిత్ చౌదరీ నిందితుల తరఫున వాదించారు. ఈ క్రమంలోనే అమిత్ చౌదరీ సహా 13 మంది వ్యక్తులను ఈ కేసులో నిర్దోషులుగా ప్రకటిస్తూ కోర్టు సంచలన నిర్ణయం వెలువరించింది. కానిస్టేబుళ్లు క్రిషన్‌పాల్, అమిత్ కుమార్‌లను హత్య చేయడానికి, వారి వద్ద ఉన్న తుపాకులను ఎత్తుకెళ్లేందుకు నిందితులు కుట్ర చేశారని నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలం కావడంతో వారిని నిర్దోషులుగా కోర్టు గుర్తించింది. ఈ నేపథ్యంలోనే ఈ జంట హత్యల్లో అసలైన నిందితులైన సుమిత్ కైల్, నీతూ, ధర్మేంద్రలను దోషులుగా గుర్తించారు. అయితే 2013 లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సుమిత్ కైల్ హత్యకు గురయ్యాడు.

# రిటైర్మెంట్ తర్వాత నెల నెలా ఆదాయం కావాలా?

సంపాదించే వయసులోనే పదవీ విరమణ గురించి ఆలోచించాలని ఆర్థిక నిపుణులు చెబుతుంటారు. ఇప్పటి నుంచి మంచి ప్రణాళిక తో పెట్టుబడి పెడితే రిటైర్మెంట్ తర్వాత నెల నెలా గ్యారెంటీ రిటర్న్ పొందవచ్చు. అందుకు ఏం చేయాలి? ఎలాంటి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి అనేది తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. మన దేశ జనాభాలో ఎక్కువ శాతం యువత ఉన్నారు. కానీ ఒక ఇరవై, ముప్పై ఏళ్ల తర్వాత ఇప్పుడు యువతరంలో ఉన్న వారంతా రిటైర్‌మెంట్ వయసుకు చేరుకుంటారు. అప్పటి ఆర్థిక అవసరాలకు అనుగుణంగా వారంతా ఒక బలమైన రిటైర్‌మెంట్ ప్లాన్ తయారు చేసుకోవడం చాలా అవసరం. నెల నెలా గ్యారెంటీ రిటర్న్ వచ్చేలా ప్లాన్ చేసుకుంటే ఆర్థిక భద్రతా ఉంటుంది. అయితే.. ఇప్పటి నుంచే పదవీ విరమణ గురించి ఆలోచించడం ఎందుకు అనే భావనలో చాలా మంది ఉంటారు. ఈ అవగా హన లేమి వెనుక రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. మన ముందు తరం వాళ్లు చాలా మంది పెన్షన్ వచ్చే ప్రభుత్వ ఉద్యోగం చేసి రిటైర్ కావడం, అలాగే ప్రస్తుతం మన జనాభాలో ఎక్కువమంది యువత ఉండటంగా చెప్పుకోవచ్చు. ప్రధానంగా రిటైర్‌మెంట్ ప్లాన్ విషయంలో రెండు అంశాలు బేరీజు వేసుకోవాలి. మనకు అవసరమైన రిటైర్‌మెంట్ ఫండ్ మొత్తం ఎంత ఉండాలి? ఆ మొత్తం సమకూరడానికి ఎలాంటి మదుపు చేయాలి? అనేది చాలా ముఖ్యం.



రిటైర్‌మెంట్ ఫండ్ అనే విషయంలో 4 శాతం మాత్రమే ఖర్చులకు తీసుకోవడం అనే సూత్రం చాలా ప్రాచుర్యం పొందింది. చాలా సరళమైన ఈ విధానం 90లలో విలియం బెంజెన్ అనే ఫైనాన్షియల్ ప్లానర్ ప్రతిపాదించారు. ఈ సూత్రం ప్రకారం రిటైర్‌మెంట్ తర్వాత ప్రతీ ఏడాది పోగు చేసుకున్న ఫండ్ నుంచీ 4 శాతం తమ ఖర్చులకు తీసుకోవాలి. బెంజెన్ ప్రకారం ఇలా చేయడం వల్ల రిటర్మెంట్ తర్వాత కనీసం 33 సంవత్సరాల పాటూ ఉండే అవసరాలకు మనం పోగు చేసుకున్న ఫండ్ సరిపోతుంది. ఈ సూత్రం ప్రకారం ప్రస్తుతం నెల అవసరాలకు రూ.25 వేలు ఖర్చు పెట్టుకుంటున్న కుటుంబం ఇరవై ఏళ్ల తర్వాత ఇదే రకమైన జీవన శైలిని కొనసాగించాలంటే రూ.2.40 కోట్లు కావాల్సి వస్తుంది. రిటైర్‌మెంట్ ఫండ్ మొత్తం ఎంత ఉండాలి అనే విషయం మీద స్పష్టత వచ్చాక, ఆ మొత్తం సమకూర్చుకోవడానికి ఎలాంటి మార్గా ల్లో ఎంత మదుపు చేయాలో అర్థం చేసుకోవాలి. నెల జీతం మీద ఆధారపడ్డ ఉద్యోగులు ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్, నేషనల్ పెన్షన్ స్కీం, మ్యూచువల్ ఫండ్స్ వంటివి పరిశీలిం చవచ్చు. రిటైర్మెంట్ ఫండ్ ఏర్పరచుకోవడానికి కాస్త రిస్క్ తీసుకునే ఉద్యోగులకు మ్యూచువల్ ఫండ్స్ సరైన మార్గంగా చెప్పుకోవచ్చు. ఈపీఎఫ్, ఎన్‌పీఎస్ లాంటి స్కీములతో పోలిస్తే కొంత రిస్క్ ఉంటుంది. అయితే, దీర్ఘకాలం పాటు మదుపు చేస్తారు కాబట్టి రిస్క్ అంతగా ఏర్పడదు. 15 ఏళ్లు ఆ పైన మ్యూచువల్ ఫండ్స్‌లో సిప్ చేస్తే ఎలాంటి రిస్క్ ఇబ్బంది పెట్టదని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఉదాహరణతో దీనిని అర్థం చేసుకుందాం. నెలకు రూ.20 వేల చొప్పున ఇన్వెస్ట్ చేస్తున్నారు అనుకుందా వారు 20 ఏళ్ల పాటు మదుపు చేస్తే సగటున 18 శాతం రాబడి వస్తుందని అనుకుంటే వారి కార్పస్ రూ.2 కోట్ల 30 లక్షల పైన అవుతుంది. అయితే, ఈ స్థాయిలో రాబడి కష్టమే. కానీ, 12 నుంచి 15 శాతం ఇస్తున్న ఫండ్స్ చాలా ఉన్నాయి. వాటిల్లో ఇన్వెస్ట్ చేయడం మంచిది.

# ఆ కోళ్లకు ఏమైంది?..

**విజయనగరం:** జిల్లాలో లక్షల సంఖ్యలో కోళ్ల మరణాలు కలకలం రేపాయి. అంతుచిక్కని వ్యాధితో కొత్తవలస ప్రాంతంలో కోళ్ల మరణాలు ఆగడం లేదు. రామలింగపురంలో రెండు రోజుల్లో ఒకే ఫారంలో 38 వేల నాటుకోళ్లు చనిపోయాయి. దీంతో పౌల్ట్రీ యజమానులు ఆందోళనలో ఉన్నారు. బ్రాయిలర్ కోళ్లు చనిపోవడంతో ఫారాలన్నీ నిర్మాను ష్యంగా మారాయి. రామలింగపురానికి చెందిన రాంబాబు ప్రియాంక ఆగ్రో ఫారమ్స్ పేరుతో 13 రేకుల షెడ్లలో 40 వేల నాటు కోళ్లను పెంచుతు న్నాడు. ఆయన కోళ్లకు ఒక తెలియని వ్యాధి సోకింది. సోమ, మంగళవారాల్లో 38 వేల కోళ్లు చనిపోయాయి. మిగిలిన కోళ్లు కూడా బుధవారం నాటికి చనిపోయేలా ఉన్నాయట.. దీంతో యజమాని రాంబాబు ఆందోళనలో ఉన్నారు.

నాటు కోళ్లకు చిన్నపాటి రోగాలు వస్తే తట్టుకుంటాయని.. అందుకే హేచరీస్‌తో ఒప్పందం చేసుకోలేదన్నారు రాంబాబు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఒడిశా వరకు కోళ్లను అమ్ముతున్నట్లు రాంబాబు చెబుతున్నారు. ఈ కోళ్లను దాదాపు 180 రోజుల పాటు కోళ్లను పెంచి అమ్ముతానని..మార్కెట్‌కు తరలించే సమయానికి వ్యాధి రావడంతో రెండు రోజుల్లో 38 వేల కోళ్లు చనిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల 28 నుంచి అంతుచిక్కని వ్యాధితో కోళ్లు చనిపోతున్నా యని సమాచారం వచ్చిందంటున్నారు అధికారులు. తాము చనిపోయిన కోళ్లను పరిశీలించామని.. వెంనటే నమూనాలను సేకరించి విజయవాడ ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు.. ఆ రిపోర్ట్‌లు వచ్చాకే క్లారిటీ వస్తుందంటున్నారు.. అప్పుడు ఏం చేయాలో ఓ నిర్ణయానికి వస్తామంటున్నారు. కొత్తగా కోళ్లను తీసుకొచ్చి పెంచొద్దని.. వెంటనే కోళ్ల ఫారాల్లో ఉన్న వ్యర్థాలను పూర్తిగా తొలగించి నిప్పు పెట్టాలని సూచిస్తున్నారు అధికారులు. చనిపోయిన కోళ్లను పూడ్చి పెట్టాలని.. ఖాళీ చేసిన ఫారాల్లో షెడ్‌లను శుభ్రం చేయాలంటున్నారు. అలాగే వ్యాధి సోకిన కోళ్ల వ్యర్థాలను పొలాల్లో ఎరువు కింద కూడా వాడొద్దని





# కొత్త నేషనల్ హైవే నాలుగు లైన్లుగా..

**రాయలసీమ:** రాయలసీమవాసులకు, ముఖ్యంగా తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు తీపికబురు. చిత్తూరు, అనంతపురం, అన్నమయ్య, కడప జిల్లాల నుంచి తిరుమలకు వెళ్లేందుకు మరో హైవే అందుబాటులోకి వస్తోంది. మదనపల్లె నుంచి తిరుపతికి వెళ్లే హైవే పనులు ముగింపు దశకు వచ్చాయి. ఈ హైవేలో మొదటి దశ పనులు మదనపల్లె నుంచి పీలేరు మీదుగా తిరుపతి జిల్లాలోని భాకరాపేట వరకు పూర్తయ్యాయి. ఈ క్రమంలో వాహనాల రాకపోకలకు అనుమతి ఇచ్చారు.. ఈ మార్గం పూర్తయితే తిరుపతికి వెళ్లడానికి పట్టే సమయం తగ్గుతుంది అంటున్నారు. ఈ హైవే 71 కోసం కేంద్రం భారత మాల పరియోజన కింద రూ.1,852.12 కోట్లు నిధులు ఇచ్చింది. గతంలో ఈ రోడ్డు రెండు వరుసలుగా ఉండేది.. ఇప్పుడు నాలుగు వరుసలుగా విస్తరించారు. గతంలో తిరుపతి నుంచి మదనపల్లెకు వెళ్లేందుకు నాలుగు గంటల సమయం పడితే.. ఇప్పుడు జస్ట్ 2.30 గంటల్లోనే వెళ్లొచ్చు.

రూ.1,852 కోట్లతో మదనపల్లె-పీలేరు మధ్య 55.90 కి.మీ రహదారి నిర్మాణం పూర్తి చేశారు. అయితే మదనపల్లె దగ్గర భూసేకరణ వల్ల హైవేకు సంబంధించిన కొన్ని పనులు ఆగిపోగా.. వీటిని కూడా త్వరలోనే పూర్తి చేయనున్నారు. తిరుపతి దగ్గర చెర్లోపల్లె నుండి పీలేరు వరకు రోడ్డు నిర్మాణం జరుగుతోంది. మొత్తం 38.17 కి.మీ లలో ప్రస్తుతానికి 18.10 కి.మీ రహదారిని రూ.357 కోట్లతో నిర్మించారు. అటవీ శాఖ అనుమతులు రాకపోవడంతో భాకరాపేట నుంచి కనుమ మీదుగా చెర్లోపల్లె వరకు మిగిలిన 20 కి.మీ రహదారి నిర్మాణం ఆగిపోయింది. ఈ హైవేలో మదనపల్లె-పీలేరు మధ్య గండిబోయినపల్లె టోల్ ఫీజు వసూలు చేసేందుకు ప్లాజా నిర్మించారు.. బ్రిడ్జిలు, గ్రామాలున్న చోట్ల సర్వీస్ రోడ్లు, అప్రోచ్ రోడ్లతో పాటుగా క్రాస్ రోడ్ల దగ్గర స్తంభాలు, లైట్లు ఏర్పాటు చేశారు.

అలాగే గ్రామాల ప్రజల రాకపోకల కోసం అండర్ పాస్‌లు నిర్మించారు.. రైల్వే లైన్ల వద్ద ఆర్వోబీలు ఉన్నాయి. ఈ హైవేలో ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక సీసీ కెమెరాను

ఏర్పాటు చేశారు.. వీటి ద్వారా ప్రమాదాలను గుర్తింపు, వాహనాలపై నిఘా, ట్రాఫిక్ ఎలా ఉందో కూడా గమనించడానికి వీలు ఉంటుంది

అంటున్నారు. ఈ సీసీ కెమెరాలను టోల్‌ప్లాజా దగ్గర ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేశారు. అప్పుడు రోడ్డుపై ఏం జరిగినా తెలుసుకోవచ్చు. త్వరలోనే మిగిలిన పనులు కూడా పూర్తి చేసి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామంటున్నారు. ప్రస్తుతం అయితే మదనపల్లె వయా

పీలేరు నుంచి తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట వరకు పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొచ్చారు. మొత్తం మీద ఈ జాతీయ రహదారితో రాయలసీమ ప్రజలు తిరుపతికి త్వరగా వెళ్లొచ్చు అంటున్నారు.

# రూ.800 కోట్లతో, గ్రీన్ సిగ్నల్..



**విశాఖపట్నం:** రైళ్ల సంఖ్య పెరగడంతో విశాఖప ట్నం రైల్వే స్టేషన్‌పై ఒత్తిడి పెరుగుతోంది. కొన్ని రైళ్లను సింహాచలం, గోపాలపట్నం, పెందుర్తి స్టేషన్‌లలో నిలిపివేయాల్సిన పరిస్థితి వస్తోంది. గూడ్స్ రైళ్లకు సమస్యలు తప్పడం లేదు. ప్రస్తుతం ఉన్న లైన్లు సరిపోక ఈ సమస్యలు ఎదురవుతున్నా యని చెబుతున్నారు. కొన్ని మార్గాల్లో కేవలం రెండు లైన్లు మాత్రమే ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ అంశాలన్ని గమనించి విశాఖపట్నం జిల్లాలో కొత్త రైల్వే లైన్‌ల నిర్మాణం దిశగా అడుగులు పడుతున్నాయి. కొత్త లైన్లకు రైల్వేశాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది అయ్యింది.

రైల్వేమంత్రిత్వశాఖ కొత్త లైన్ల నిర్మాణానికి ఆమోదించింది.. ఈ మేరకు భూసేకరణపై ఫోకస్ పెట్టారు. విశాఖ-గోపాలపట్నం రైల్వే స్టేషన్‌ల మధ్య 15.31 కి.మీ పొడవున కొత్త లైన్లు (మూడు, నాలుగో లైన్లు) నిర్మించనున్నారు.. వ్యయం రూ.159.47 కోట్లుగా అంచనా వేస్తున్నారు. ఈ కొత్త లైన్లు అందుబాటులోకి వస్తే రద్దీ తగ్గుతుందంటున్నారు. పెందుర్తి-ఉత్తర సింహాచలం దగ్గర 7.13 కి.మీ.ల మేర జిల్లాలోనే తొలిసారిగా ఇక్కడ పై వంతెన నిర్మించనున్నారు. గూడ్సు రైళ్లు దువ్వాడ వైపు ఆపకుండా పంపొచ్చు అంటున్నారు. దీనికి వ్యయం రూ. 183.65 కోట్లుగా నిర్ణయించారు. దువ్వాడ-ఉత్తర సింహాచలం రూట్‌లో 20.5 కిలోమీటర్లలో కొత్త రైల్వే లైన్లు (మూడు, నాలుగో లైన్లు) నిర్మించను న్నారు. ఈ లైన్లు పూర్తైతే విజయవాడ వైపు వెళ్లే రైళ్లను త్వరగా పంపొచ్చు అంటున్నారు.. అదనపు రైళ్లను అందుబాటులోకి తీసుకురావొచ్చంటు న్నారు. ఈ లైన్ అంచనా వ్యయం రూ.302.25 కోట్లుగా తేల్చారు. వడ్లపూడి- గేట్ కేబిన్ జంక్షన్ రూట్‌లో 12.5 కి.మీ. మేర గంగవరం పోర్టు,

> పెందుర్తి-ఉత్తర సింహాచలం దగ్గర 7.13 కి.మీ.ల మేర జిల్లాలోనే తొలిసారిగా ఇక్కడ పై వంతెన నిర్మించనున్నారు. గూడ్సు రైళ్లు దువ్వాడ వైపు ఆపకుండా పంపొచ్చు అంటున్నారు. దీనికి వ్యయం రూ. 183.65 కోట్లుగా నిర్ణయించారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్ మీదుగా కొత్తగా మూడు, నాలుగో లైన్లు ప్లాన్ చేశారు. ఈ లైన్ల అంచనా వ్యయం రూ.154.28 కోట్లుగా నిర్ణయించారు. ఈ కొత్త రైల్వే లైన్‌లతో ప్రయాణికులు, గూడ్స్ రైళ్ల ఆలస్యం తగ్గుతుందంటున్నారు. రన్నింగ్ టైమ్ కుదించి, వేగం పెరుగుతుందంటున్నారు. రైల్వేశాఖ రాష్ట్రంలో 11 మార్గాల్లో కొత్త రైల్వే లైన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే.

# కారవాన్ పార్కులు.. అక్కడే..



రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ఏపీ ప్రభుత్వం అనేక ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే కొత్తగా కారవాన్ పార్కులు ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తోంది. ఏపీ కారవాన్ టూరిజం పాలసీలో భాగంగా కొన్నిచోట్ల కారవాన్ పార్కులు అభివృద్ధి చేయనున్నారు. వీటి ద్వారా సందర్శకులను ఏపీలోని పర్యాటక ప్రాంతాలకు ఆకర్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మరికొన్ని రోజుల్లోనే ఈ పాలసీకి ఆమోదం లభించే అవకాశాలు ఉన్నాయి.

పర్యాటక రంగం అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. పర్యాటక రంగాన్ని ఇండస్ట్రీగా గుర్తించి ప్రోత్సాహకాలు అందిస్తోంది. అలాగే హోమ్‌స్టేలు, ఏరోడ్రోమ్‌ల ఏర్పాటుతో సందర్శకులను ఏపీలోని అద్భుత ప్రకృతి సోయగాల మధ్యకు ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలోనే ఏపీ పర్యాటక శాఖ మరో కొత్త ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో అనుసరిస్తున్న కారవాన్ టూరిజం పాలసీలను స్ఫూర్తిగా తీసుకుని ఏపీ ప్రభుత్వం కూడా ప్రత్యేకంగా కారవాన్ టూరిజం పాలసీ తీసుకురానుంది. కారవాన్ టూరిజం పాలసీలో భాగంగా రాష్ట్రంలో కొన్నిచోట్ల కారవాన్ పార్కులు ఏర్పాటు చేసే ఆలోచన చేస్తోంది.

అరకు, భీమిలి సహా రాష్ట్రంలోని మరికొన్ని టూరిస్ట్ స్పాట్లలో ఈ కారవాన్ పార్కులు ఏర్పాటు చేయాలని ఏపీ పర్యాటక శాఖ ఆలోచన చేస్తోంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఐదు ప్రదేశాల్లో ఈ కారవాన్ పార్కులు అభివృద్ధి చేయనున్నారు. సందర్శకులు మునుపెన్నడూ చూడని పర్యాటక ప్రదేశాలకు తీసుకువెళ్లేలా ఈ కారవాన్ పార్కులు ద్వారా ఆకర్షించవచ్చని అధికారులు చెప్తున్నారు. పర్యాటకులు కావాలనుకున్నప్పుడు విశ్రాంతి తీసుకునేలా 24 గంటలూ అందుబాటులో ఉండే వాహనాలు, అలాగే వసతి సౌకర్యాలు, పార్కింగ్ స్థలం ఈ కారవాన్ పార్కులలో ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటుగా వాకింగ్ ట్రాక్‌లు, సిట్-అవుట్ ప్రాంతాలు, బ్యాడ్మింటన్ కోర్టులు వంటి వినోద ప్రదేశాలు, తాగునీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాలను అభివృద్ధి చేస్తారు. పర్యాటకు లకు థ్రిల్లింగ్ అనుభవాలను అందించడానికి అడవులలోని సుందరమైన ప్రదేశాలకు సమీపంలో కారవాన్ పార్కులను అభివృద్ధి చేస్తారు. కారవాన్ టూరిజం పాలసీ ముసాయిదాను పర్యాటక శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. మంత్రివర్గంలో ఈ పాలసీపై చర్చించి.. ఆ తర్వాత ఆమోదం తెలిపే అవకాశం ఉంది. మరోవైపు ఏపీ టూరిజం శాఖ అధికారులు కారవాన్ టూరిజం కూడా ప్రోత్సహిస్తు న్నారు.

# బస్తా ఏకంగా రూ.1500, ఇదో కొత్త బిజినెస్

**ఆంధ్రప్రదేశ్:** రేషన్ బియ్యం అక్రమంగా తరలిపో తోంది. పల్నాడు ప్రాంతంలో రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి, సన్న బియ్యంగా మార్చి చెన్నైకి తరలిస్తున్నారు. ప్రకాశం జిల్లాలో లారీ బోల్తా పడటంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దళారులు రేషన్ కార్డుదారుల నుంచి తక్కువ ధరకు బియ్యం కొని, మిల్లులకు అమ్మేస్తున్నారు. అక్కడ వాటిని రీసైక్లింగ్ చేసి, కొత్త సంచుల్లో నింపి ఎక్కువ ధరకు అమ్ముతు న్నారు. రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి సన్న బియ్యం పేరుతో అమ్మేస్తున్నారు. దర్జాగా ఈ బియ్యాన్ని రాష్ట్రం నుంచి తరలిస్తున్నారు.. ఇటీవల ప్రకాశం జిల్లాలో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంతో ఈ గుట్టు బయటపడింది. ఈ వ్యవహారంపై ఆరా తీస్తే అసలు డొంక కదిలింది. పల్నాడు ప్రాంతంలో రేషన్ బియ్యాన్ని అక్రమార్కులు సన్న బియ్యంగా మార్చి ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ బియ్యాన్ని చెన్నైకి తరలిస్తున్నారు.

ఈ నెల 17న ప్రకాశం జిల్లా మద్దిపాడు దగ్గర లారీ బోల్తా పడింది.. ఈ క్రమంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా బయటపడింది. ఈ బియ్యం గురించి ఆరా తీస్తే అసలు కథ బయటకొచ్చింది. కొందరు అక్రమార్కులు రేషన్ బియ్యాన్ని ఒకటికి రెండుసార్లు పాలిష్ చేస్తున్నారు.. రీసైక్లింగ్ చేసి వాటిని సన్న బియ్యంగా మారుస్తున్నారు. ఈ బియ్యాన్ని 25 బస్తాల్లో నింపేస్తున్నారు. ఆ బియ్యాన్ని ఎక్కువ ధరకు అమ్మేసి క్యాష్ చేసుకుంటు న్నారు. ఆ తర్వాత వాటిని వేరే ప్రాంతాలకు తరలించి సన్న బియ్యం పేరుతో ఈ దందా సాగిస్తున్నారు. ఈ బియ్యం ఎక్కడి నుంచి వచ్చాయని ఆరా తీస్తే పల్నాడు ప్రాంతం నుంచి వచ్చినట్లు తేలింది. రేషన్ కార్డు ఉన్నవారికి బియ్యం ఇవ్వకుండా దళారులు కొంటున్నట్లు చెబుతున్నారు. కిలో బియ్యం రూ.12కు కొనుగోలు చేసి వాటిని మిల్లులకు రూ.20కు అమ్మేస్తున్నారట. ఆ తర్వాత రేషన్ మాఫియా వాటిని సన్న బియ్యంగా రీసైక్లింగ్ చేసి మార్చేస్తున్నారు. కొత్త సంచుల్లో ప్యాక్ చేసి 25 కిలోల బస్తా రూ.1500కు అమ్మేస్తున్నారు. ఇలా అక్రమార్కులు డబ్బులు సంపాదిస్తున్నారట. ఈ క్రమంలో రేషన్ బియ్యాన్ని సన్న బియ్యంగా మార్చేసి చెన్నైకు తరలిస్తున్నారట. గతంలో పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్వయంగా రంగంలోకి దిగారు. ఆకస్మికంగా దాడులు చేసి రేషన్ బియ్యం మాఫియా గుట్టురట్టు చేశారు. కొన్ని రైస్ మిల్లుల్లో రేషన్ బియ్యాన్ని సీజ్ చేశారు. మళ్లీ కొద్దిరోజులకే ఈ రేషన్ బియ్యం దందా మొదలైందంటున్నారు.

# చుక్కేసి.. పాముతోనే పక్కేసి.. తెల్లారేసరికి..

**తిరుపతి:** సాధారణంగా విషపురుగులను చూస్తే ఎవరైనా భయపడకమానరు. అవి కనిపించిన ప్పుడు, కొంతమంది వాటికి దూరం జరిగితే, మరికొందరు కాలికి పని చెప్తుంటారు. ఇక పాము అలాంటివి కనిపిస్తే ఉసేన్ బోల్ట్‌కు కజిన్ బ్రదర్ లెక్కన పరుగు పెట్టడం ఖాయం. కానీ వీడెవడండీ బాబూ.. పామును పట్టుకుని మరీ ఇలా చేశాడు.. తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం చియ్యవరం.. ఈ ఊర్లోని వెంకటేష్ అనే వ్యక్తికి మద్యం తాగే అలవాటు ఉంది. అసలే కోతి, దానికి తోడు కల్లి తాగింది.. ఆపైన తేలు కుట్టింది అన్నట్లుగా చుక్క పడితే మనోడికి లెక్క ఉండదు. ఇదిలా ఉండగానే గురువారం రాత్రి వెంకటేష్ ఫుల్లుగా మద్యం తాగాడు. తాగిన తర్వాత ఊగుతూ తూలుతూ ఇంటికి బయల్దేరాడు. ఇలా వెళ్తున్న సమయంలో మనోడికి ఓ నల్లటి వస్తువు కనిపించింది. నిషా మత్తులో ఉన్న వెంకటేష్ పామును తాడనుకున్నాడో ఏమో తెలియదు కానీ.. నల్లటి త్రాచు పామును సరిగా గమనించలేదు. దాని డ్యూటీ అది చేసేసింది.. వెంకటేష్‌ను తాచుపాము కాటేసింది. అయితే ఎంత తాగాడో, ఏం తాగాడో తెలియదు కానీ.. పాము కాటేసిందన్న కోపంతో వెంకటేష్ పామును పట్టుకుని దాని తలను కొరికేశాడు. అక్కడితో ఊరుకున్నాడా అంటే అదీ లేదు. చచ్చిపోయిన పామును తనతో పాటుగా ఇంటికి పట్టుకెళ్లాడు. తన పక్కనే పామును పెట్టుకుని పడుకున్నాడు. మత్తులో నిద్రలోకి జారుకున్నాడు. అయితే పామును కొరకటంతో



దాంట్లోని విషం వెంకటేష్ ఒంట్లోకి ప్రవేశించింది. దీంతో అర్ధరాత్రి వేళ అయ్యే సరికి వెంకటేష్ అస్వస్థతకు గురయ్యాడు. వెంకటేష్ ఆరోగ్య పరిస్థితిలో మార్పులు వచ్చాయి. దీంతో కుటుంబసభ్యులు గమనించి వెంటనే శ్రీకాళహస్తి ఆస్పత్రికి తరలించారు. అనంతరం అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం శుక్రవారం ఉదయం తిరుపతిలోని రుయా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం తిరుపతిలోని రుయా ఆస్పత్రిలో వెంకటేష్‌కు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అయితే ఈ ఘటన గురించి తెలిసిన జనం.. ఎంత తాగితే మాత్రం పామును కొరికేయటం ఏమిటీ అంటూ చెవులు కొరుక్కుంటున్నారు.

# ఆ ట్యాక్స భారీగా తగ్గింపు.!



**ఆంధ్రప్రదేశ్:** వాహనదారులకు ప్రభుత్వం తీపికబురు వినిపించింది. పాత వాహనాలకు చెల్లించే గ్రీన్ ట్యాక్స్ తగ్గింపు బిల్లుకు ఏపీ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అసెంబ్లీలో ఈ బిల్లు ప్రవేశ పెట్టగా సభ ఆమోదం తెలిపింది. మరోవైపు ఇప్పటికే ఆర్డినెన్స్ ద్వారా రాష్ట్రంలోని వాహనదారులకు గ్రీన్ ట్యాక్స్ తగ్గింపు ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. రూ.20 వేల వరకూ ఉన్న గ్రీన్ ట్యాక్స్‌ను రూ.3000 వేల వరకూ తగ్గించారు.

మోటారు వాహనాల ట్యాక్సేషన్ చట్టంలో సవరణలు చేస్తూ ఏపీ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ బిల్లును ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అనంతరం ఏపీ అసెంబ్లీ ఈ బిల్లును ఆమోదించింది. ఈ బిల్లు చట్ట రూపం దాల్చితే ఏపీలో పాత వాహనాలపై గ్రీన్ ట్యాక్స్ రూ.20 వేల నుంచి రూ.3000లకు తగ్గనుంది. మరోవైపు తాము అధికారంలోకి వస్తే గ్రీన్ ట్యాక్స్ తగ్గిస్తామని ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి హామీ ఇచ్చింది. ఇక ఇచ్చిన మాట ప్రకారం.. గ్రీన్ ట్యాక్స్ తగ్గిస్తూ ఆర్డినెన్స్ కూడా జారీ చేశారు. తాజాగా చట్టంలో సవరణలు చేస్తూ బిల్లు అసెంబ్లీ ముందు పెట్టగా..శాసనసభ ఆమోదం లభించింది. సాధారణంగా లారీలు, బస్సులు లాంటి వాహనాలకు ఏడేళ్ల తర్వాత ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలంటే గ్రీన్ ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. అయితే వాహనం రకం, వయసును అనుసరించి గ్రీన్ ట్యాక్స్ కనిష్టంగా రూ.800 నుంచి గరిష్టంగా రూ.15000 నుంచి రూ.20 వేల వరకుఉంటుంది. ఈ గ్రీన్ ట్యాక్స్ ద్వారా ప్రభుత్వానికి కూడా ఆదాయం సమకూరుతూ ఉంటుంది. 2018-2019, 2019-2020 ఆర్థిక సంవత్సరాల్లో గ్రీన్ ట్యాక్స్ (హరిత పన్ను) ద్వారా ఏపీ రవాణా శాఖకు ఏటా రూ.5 కోట్ల వరకు ఆదాయం సమకూరింది. 2022-23లో రూ.89.96 కోట్లు, 2023-2024లో రూ.102.94 కోట్ల వరకూ ఆదాయం వచ్చింది.

ఉత్తేజిత దినపత్రిక





# రేణూ డెసిషన్ వెనుక రీజనేంటి?

ఒకప్పుడు హీరోయిన్ గా రాణించిన రేణూ దేశాయ్, పవన్ కళ్యాణ్ ను ప్రేమించి పెళ్లి చేసుకుని ఇద్దరు పిల్లలు పుట్టాక ఆయన్నుంచి విడాకులు తీసుకున్న సంగతి తెలిసిందే. పవన్ తో విడాకుల తర్వాత పూణెలో సెటిల్ అయిన రేణూ, ఎప్పుడూ ఏదొక విషయంతో వార్తల్లో నిలుస్తూనే ఉంటారు. గత కొంతకాలంగా యాక్టింగ్ కు దూరంగా ఉంటూ వస్తున్న రేణూ, మొన్నా మధ్య రవితేజ హీరోగా వచ్చిన టైగర్ నాగేశ్వరరావు మూవీలో కనిపించి ఆడియన్స్ ను అలరించిన విషయం తెలిసిందే.టైగర్ నాగేశ్వరరావు చేస్తున్నప్పుడు తనపై ఎన్నో విమర్శలు వచ్చాయని, ఎక్కడ చూసినా తానే కనిపిస్తున్నానని, ఎలాంటి సినిమాల్లోనైనా నటిస్తానని అన్నారు. కానీ టైగర్ నాగేశ్వరరావు వచ్చి రెండేళ్లవుతుంది, అప్పట్నుంచి తాను మళ్లీ స్క్రీన్ పై కనిపించలేదని, గతంలో తనను విమర్శించిన వారెవరూ తనకు క్షమాపణలు చెప్పలేదని, మాట్లాడేవాళ్లు ఎలాగైనా మాట్లాడతారని, అందుకే తాను వాటిని పట్టించుకోనని, యాక్టింగ్ పై ఉన్న ఇష్టం వల్లే తాను ఆ సినిమా చేశానని, కానీ యాక్టింగే తన టార్గెట్ కాదని, ఒకవేళ యాక్టింగే తన టార్గెట్ అయితే తాను హీరోయిన్ అయినప్పటి నుంచి ఇప్పటివరకు సినిమాలు చేస్తూనే ఉండేదాన్నని, దాంతో తనకెంతో మంచి పేరు వచ్చుండేదని ఆమె పేర్కొన్నారు.పవన్ నుంచి విడిపోయాక రేణూ పిల్లలతోనే ఉంటుంది తప్పించి మరో పెళ్లి చేసుకోలేదు. అందరిలానే తనక్కూడా ఓ తోడు కావాలని భావించిన రేణూ కరోనా టైమ్ లో ఓ వ్యక్తితో నిశ్చితార్థం కూడా చేసుకున్నారు. కానీ పవన్ ఫ్యాన్స్ దాటికి తట్టుకోలేక ఆమె తన ఎంగేజ్‌మెంట్ ను కూడా క్యాన్సిల్ చేసుకున్నానని ఎన్నో సార్లు చెప్పుకొచ్చారు. ఎంగేజ్‌మెంట్ ను క్యాన్సిల్ చేసుకున్నప్పటికీ తనకు రెండో పెళ్లి ఆలోచన ఉందని రేణూ పలుసార్లు చెప్పారు.అలాంటి రేణు తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాను ఒక సంవత్సరం మాత్రమే ఇలా ఉంటానని, ఆ తర్వాత సన్యాసం తీసుకుని ఆశ్రమానికి వెళ్లే అవకాశాలున్నాయని హింట్ ఇచ్చారు రేణూ. అయితే రేణూ సన్యాసం తీసుకోవాలని ఎందుకు అనుకుంటున్నారనే విషయాన్ని మాత్రం బయటపెట్టలేదు.

# శ్రీలీల లేడీ ఓరియేంటెడ్ అతడితోనా?



తెలుగు అమ్మాయి శ్రీలీల రూటు మార్చిందా? భవిష్యత్ కెరీర్ ని పక్కాగా ప్లాన్ చేసుకుంటుందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది.తెలుగు అమ్మాయి శ్రీలీల రూటు మార్చిందా? భవిష్యత్ కెరీర్ ని పక్కాగా ప్లాన్ చేసుకుంటుందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. నిన్న మొన్నటి వరకూ తెలుగు సినిమాలతో బిజీగా ఉన్న అమ్మడు ఒక్కసారిగా వాటిని పక్కన బెట్టిన వైనం తెలిసిందే. టాలీవుడ్ కంటే పరభాషలకే అమ్మడు పెద్ద పీట వేసింది. ఈ క్రమంలోనే బాలీవుడ్ కి వెళ్లింది. టాలీవుడ్ లో అగ్ర హీరోలతో అవకాశాల కన్నా బాలీవుడ్ లో కుర్ర హీరోలు ఉత్తమం అనుకుని ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్తుంది. ఇప్పటికే అక్కడ రెండు..మూడు సినిమాలు కమిట్ అయిన సంగతి తెలిసిందే.అలాగే కన్నడ, తమిళ చిత్ర దర్శక, నిర్మాతలకు సొగసరి రెగ్యులర్ గా టచ్ లో ఉంటుంది. తెలుగు దర్శక, నిర్మాతలు తనకు టచ్ లో ఉన్నా? శ్రీలీల మాత్రం ఇతర భాషలకు టచ్ లో ఉండటం ఇంట్రెస్టింగ్. ఇటీవలే ఓ లేడీ ఓరియేంటెడ్ సినిమా చేస్తున్నట్లు కూడా ప్రకటించింది. కానీ వాస్తవానికి శ్రీలీలకు ఇంకా సోలోగా సత్తా చాటే స్టామినా లేదు. హీరోయిన్ గా ఇప్పుడిప్పుడే ఎదుగుతోంది. ఇంకా స్టార్ హీరోయిన్ల జాబితాలో చేరలేదు. అయినా సరే ఆ ఇమేజ్ తో సంబంధం లేకుండా లేడీ ఓరియేంటెడ్ చిత్రాలకు ఒకే చెప్పింది? అంటే శ్రీలీల ఆలోచనలు ఎలా ఉన్నాయి? అన్నది అద్దం పడుతుంది.తనకు తానుగా స్వయంగా ఎదిగే ఆలోచన తనలో కనిపిస్తోంది. కేవలం స్టార్ హీరోల సరసన నటిస్తే వచ్చే ఇమేజ్ తో పని లేకుండా తనకు తానుగా సోలోగా ఎదగాలి అన్న తపన అమ్మడిలో కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఉమెన్ సెంట్రి క్ చిత్రాన్ని లాక్ చేసింది. అయితే ఈ సినిమాకు దర్శకుడు ఎవరు? అన్నది ఇంత వరకూ క్లారిటీ లేదు. ఈ నేపథ్యంలో ఆ బాధ్యతలు తమిళ డైరెక్టర్ మిలింద్ రాజ్ తీసుకున్నట్లు వార్తలొస్తున్నాయి. గతంలో ఇతడు %-%కాదల్ టూ కల్యాణం%-, -%అవల్%-, -%నెట్రికన్%- ,-% ది విలేజ్%-% లాంటి చిత్రాలు డైరెక్ట్ చేసాడు. డైరెక్టర్ గా ఈ సినిమాలకు అతడికి మంచి పేరు తీసుకొచ్చాయి.అందులో %-%ది విలేజ్ %-%అన్నది హారర్ చిత్రం. మంచి విజయం సాధించింది. మిగతా మూడు వేర్వేరు జానర్ చిత్రాలు. వాటి రిలీజ్ తర్వాత డైరెక్టర్ గా మాత్రం మిలింద్ బిజీ కాలేదు. పదేళ్ల కెరీర్ లో నాలుగు సినిమాలకే పరిమిత మయ్యారు. అలాంటి డైరెక్టర్ని శ్రీలీల తెరపైకి తీసుకు రావడం విశేషం. ఈ నేపథ్యంలో మిలింద్- శ్రీలీల కాంబినేషన్ లో వచ్చేది హారర్ థ్రిల్లర్ చిత్రమా? లేక మరో జానరా? అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ప్రాజెక్ట్ డిస్కషన్ స్టేజ్ లో ఉందని మాత్రమే శ్రీలీల తెలిపింది. డైరెక్టర్ ఎవరు? అన్నది కూడా అధికారికంగా ప్రకటించలేదు. దీనిపై త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.



# శృతి మించుతున్న సోషల్ మీడియా





గత కొన్నేళ్లుగా ఇవీ శ్రుతి మించిపోతున్నాయి. అందుకే పలువురు తారలు గట్టిగానే బదులిస్తున్నారు. పెళ్లికాని అగ్ర కథానాయికల్లో త్రిష ఒకరు. దీంతో త్రిష పెళ్లి ఎప్పుడూ హాట్ టాపికే. ఈ క్రమంలో ఇటీవల ఆమె పెళ్లి వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో త్రిష కాస్త ఘాటుగానే స్పందించారు. 'నాకోసం నా జీవితాన్ని ప్లాన్ చేస్తున్న వాళ్లను నేను ప్రేమిస్తా. హనీమూన్ షెడ్యూల్ కూడా చెబుతారేమోనని వేచి చూస్తున్నా' అంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఇక పెళ్లయిన హీరోయిన్ గురించి అయితే, ఆమె గర్భిణి అంటూ పోస్టులు పెట్టి, నానా హంగామా సృష్టిస్తుంటారు. ఇలాంటి వ్యాఖ్యలే మరోసారి ఆమె చెవిన పడటంతో సోనాక్షి తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. 16నెలలకు పైగా గర్భిణిగా ఉండటం వరల్డ్ రికార్డు ఉదర భాగంపై చెయ్యి వేసి ఫొటో దిగినందుకు ఇలాంటి వదంతులు సృష్టించారు. వాటికి మా సమాధానం ఇదే' అంటూ ఈ ఫొటోను పంచుకున్నారు. తెలుగు హీరోయిన్ అంజలిది అదే పరిస్థితి.

హీరోయిన్ల పెళ్లిళ్లపై అసత్య ప్రచారాలు సోషల్ మీడియ అప్రచారంతో ఒక్కోసారి సినీతారల జీవితాలు ప్రమాదంలో పడుతుంటాయి. ముఖ్యంగా పెళ్లి విషయంలో ఇది ఎతంగానో వారి వ్యక్తిగత జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. ఇదేదీ పట్టించుకోకుండా విమర్శకులకు దీనిని ఎంజాయ్ చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల తీరు కారణంగా ఇప్పుడు హీరోయిన్లు అనేక సమస్యలు ఎదుర్కొంటు న్నారు. సత్యమిది. ప్రజలను ఎక్కువగా ఆకర్షించేవి సినిమాలు, రాజకీయాలు. సామాజిక మాధ్యమాల వేదికగా వీటిపై చర్చకు అడ్డూ, అదుపు ఉండదు. చాలావరకూ సినిమా హీరోలు, హీరోయిన్లు వీటి గురించి పెద్దగా పట్టించుకోరు. ఎవరి సినిమాల్లో వాళ్లు బిజీగా ఉంటే, జనాలు మాత్రం వాళ్ల పెళ్లిళ్లు, హనీమూన్‌లు, వారి బిడ్డల నామకరణాలతో ఊపిరి సలపని అప్‌డేట్స్‌తో బిజీగా ఉంటున్నారు. ఓ రకంగా తమ సరదా తీర్చుకోవడం తప్ప నిజానిజాలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు.

# అఫిషియల్... రష్మిక సినిమాలో పుష్ప స్టార్

పుష్ప సినిమాలో కీలక పాత్రలో నటించిన స్టార్ నటుడు తారక్ పొన్నప్ప మరో క్రేజీ ప్రాజెక్ట్‌లో భాగం అయ్యాడు. ఈ మధ్య కాలంలో ఈయన విలనిజంకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. అందుకే కన్నడ సినిమాలతో పాటు తెలుగులో వరుస ఆఫర్లను దక్కించుకుంటున్నాడు. కేజీఎఫ్ సినిమాతో నటుడిగా గుర్తింపు దక్కించుకున్న పొన్నప్ప నుంచి ముందు ముందు మరిన్ని సినిమాలు రాబోతున్నాయి. దీపావళి సందర్భంగా తాను నటించబోతున్న కొత్త సినిమాను పొన్నప్ప అధికారికంగా ప్రకటించాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది పొన్నప్ప నటించబోతున్న క్రేజీ ప్రాజెక్ట్‌గా చెప్పుకోవచ్చు.

ప్రస్తుతానికి ఈ సినిమా గురించి షూటింగ్ అప్‌డేట్ లేదు, కానీ తాను సినిమాలో నటిస్తున్నట్లుగా అధికారికంగా ప్రకటించడం ద్వారా పొన్నప్ప అందరి దృష్టిని ఆకర్షించాడు. రష్మిక మందన్న హీరోయిన్‌గా రవీంద్ర పుల్లె దర్శకత్వంలో రూపొందుతున్న మైసా సినిమా గురించి అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుంచి అంచనాలు పెరుగుతూ వచ్చాయి. మైసా లో రష్మిక లుక్‌కి అంతా కూడా ఫిదా అయ్యారు. సినిమా షూటింగ్ ప్రారంభం అయిందని, త్వరలోనే సినిమాను ముగించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. సినిమాపై ఉన్న అంచనాల నేపథ్యంలో చాలా స్పీడ్‌గా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. కేవలం తెలుగు, హిందీ అని కాకుండా అన్ని భాషల్లోనూ ఈ సినిమా విడుదల కాబోతుంది. రష్మిక మందన్న నటిస్తున్న ఈ లేడీ ఓరియంటెడ్ యాక్షన్ థ్రిల్లర్‌ను పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల చేయబోతున్నారు. అలాంటి పాన్ ఇండియా మూవీ లో రష్మిక మందనతో పాటు తారక్ పొన్నప్ప ముఖ్య పాత్రలో నటించడం ద్వారా కెరీర్ కి మంచి ఊపు దక్కినట్లు అవుతుందని ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.దేవర సినిమాలో తన నటనతో ఆకట్టుకున్న తారక్ పొన్నప్ప సినిమాల ఎంపిక విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నాడని తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో ఆయన విలన్‌గానే కాకుండా లీడ్ రోల్స్ లోనూ నటించేందుకు ఆఫర్లు వచ్చాయట. కానీ ఈ నటుడు కథల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్న కారణంగా ఆ సినిమాలను చేయలేదని తెలుస్తోంది. ఇప్పుడు రష్మిక మందన్న మైసా సినిమాలో నటించడం వల్ల తన స్టార్‌డంను ఈ నటుడు మరింతగా పెంచుకోవడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అన్‌ఫార్ములా ఫిల్మ్ బ్యానర్‌లో రూపొందుతున్న ఈ సినిమాకు జేక్స్ బెజోయ్ సంగీతాన్ని అందిస్తున్నారు. మరిన్ని సినిమా ఆఫర్లు ఈ సినిమా తర్వాత వస్తాయనే ధీమాను ఈ నటుడు సన్నిహితుల వద్ద చెబుతున్నాడని తెలుస్తోంది.రష్మిక మందన్న నేడు థామా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. సినిమాకు పాజిటివ్ రివ్యూలు వచ్చి, భారీ వసూళ్లు నమోదు అవుతే వెంటనే మైసా సినిమా పూర్తి చేసి వచ్చే ఏడాది సమ్మర్ వరకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. రష్మిక మందన్న పాన్ ఇండియా రేంజ్‌లో మరింత స్టార్‌డం దక్కించుకునే విధంగా ఈ సినిమా ఫలితం ఉంటుంది అని ఆమె అభిమానులు చాలా నమ్మకంగా ఉన్నారు.

# సుజీత్ -దానయ్యల మధ్య విభేదాలు పోస్ట్‌తో ఫుల్‌స్టాప్ పెట్టిన సుజీత్



బాక్సాఫీసు వద్ద సందడి చేసిన 'ఓజీ' సినిమా ఓటీటీ నెట్‌ఫ్లిక్స్‌లో ఈ నెల 23 నుంచి స్ట్రీమింగ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. దర్శకుడు సుజీత్ సోషల్ మీడియాలో మంగళవారం పోస్టు చేసిన ఓ నోట్ వైరల్‌గా మారింది. 'ఓజీ' విషయంలో తనను నమ్మి, ఎంతగానో సపోర్ట్ చేశారంటూ నిర్మాత డీవీవీ దానయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఓజీ' గురించి చాలామంది ఏదేదో మాట్లాడుతున్నారు. కానీ, సినిమాని ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకూ ఏం అవసరమనేది కొందరు మాత్రమే అర్థం చేసుకుంటారు. నా నిర్మాత, టీమ్ ఇచ్చిన మద్దతు గురించి మాటల్లో చెప్పలేనని పేర్కొన్నారు. సుజీత్ సడెన్‌గా ఈ పోస్టు పెట్టడంపై నెట్టింట చర్చ జరుగుతోంది. నిర్మాత దానయ్య, సుజీత్‌కు నిర్మాణ పరంగా విభేదాలు తలెత్తాయని ఇటీవల రూమర్స్ వచ్చాయి. దానిపైనే ఆయన ఇలా రియాక్ట్ అయి ఉంటారని కొందరు అభిప్రాయపడుతున్నారు. 'ఓజీ' చిత్రీకరణ దశలోనే.. నాని హీరోగా సుజీత్ ఓ చిత్రాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. 'ఓజీ' ప్రొడక్షన్ హౌస్ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపైనే దాన్ని రూపొందిస్తున్నట్టు తెలిపారు. కానీ, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కొన్ని రోజుల క్రితం లాంఛనంగా ప్రారంభమైంది. దీంతో, దానయ్య- సుజీత్‌ల మధ్య దూరం ఏర్పడిందంటూ వార్తలొచ్చాయి.





# రాజ్ నిడుమోరుతో సమంత దీపావళి

నటి సమంత, బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు డేటింగ్‌లో ఉన్నట్లు కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. ఆ వార్తలకు మరింత ప్రాధాన్యం చేకూర్చేలా తాజాగా రాజ్‌తో కలిసి సమంత దీపావళిని సెలబ్రేట్ చేసుకున్నారు. రాజ్ నిడిమోరు కుటుంబంతో కలిసి ఆమె దిగిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. బాణసంచా కాలుస్తోన్న ఫొటోలను షేర్ చేసిన సామ్.. 'నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది' అని క్యాప్షన్ పెట్టారు. తరచూ వీరిద్దరూ కలిసి కనిపిస్తుండడంతో ఆ ఫొటోలు నెటిజన్‌లను ఆకర్షిస్తున్నాయి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer’s, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,